నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY





నేటిధాత్రి TELUGU DAILY

**రిపోర్టర్లు కావలెను**

గత "20 సంవత్సరముల" నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటీధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు

"ఆంధ్రప్రదేశ్" లోని అని జిల్లాలకు

"స్టాఫ్ రిపోర్టర్లు" మరియు "మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999



బుధవారం 24-07-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 96 రూ॥ 6.00





# 14 గంటల పనా!

# సాధ్యమా!!

## సాఫ్ట్ వేరు ఇంజనీర్లు మనుషులనుకుంటున్నారా? మరమనుషులనుకుంటున్నారా!

## కార్మిక చట్టాలను ఇప్పటికే ఐటి కంపెనీలు తుంగలో తొక్కాయి

## కార్పోరేట్ కంపెనీలకు ప్రభుత్వాలు వంతపాడడం సరైంది కాదు



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

**హైదరబాద్,నేటిధాత్రి:** చదివేస్తే వున్న మతి పోతుందన్నట్లు ఇటీవల పాలకులు తీసుకునే నిర్ణయాలు కూడా అలాగే వుంటున్నాయి. ఎన్నికల సమయంలో గెలవాలన్న తపనతోటి ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతుంటారు. మన దేశంలో నిరుద్యోగ సమస్య ఎక్కువ. ప్రాంతీయ అభిమానాలు మరింత ఎక్కువ. దాంతో తమ ఉపాది కోసం రాజకీయ పార్టీలు, పాలకులు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారా? అన్నది ఎప్పుడూ ఎదురుచూస్తుంటారు. అందులో ప్రజల నుంచి ఎదురయ్యే సవాళ్లను పక్కన పెట్టి, ఓట్ల రాజకీయం మొదలు పెడతారు. ఎన్నికల్లో గట్టెందుకు రకరకాల వాగ్ధానాలిస్తుంటారు. తర్వాత ప్రజల చేత సర్కస్ ఫీట్లు చేయిస్తుంటారు. ఎన్నికల తర్వాత పర్యవసానాలు ఎలా వుంటాయన్నదానిని ముందు పట్టించుకోరు. తర్వాత ఇచ్చిన వాగ్ధానాల అమలులో పెల్లిమొగ్గలేస్తుంటారు. సరిగ్గా ఇక్కడ అదే జరుగుతోంది. కర్నాకట ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రైవేటు సంస్ధలలో ఉద్యోగాలు కూడా స్ధానికులకు ప్రాదాన్యత కల్పిస్తామని చెప్పారు. దాంతో నిరుద్యోగ యువతలో ఒక ఆశ కలిగింది. కాని దాని సాధ్యాసాద్యాలు తర్వాత, పర్యసనాలు ఎలా వుంటాయన్నది పార్టీలు ఆలోచించవు. ఓట్ల సమయంలో పార్టీల మనోగతం ప్రజలు ఆలోచించరు. అదే ఇప్పుడు కర్నాకట ప్రభుత్వం ముందుకు వెళ్లలేక, వెనక్కి పోలేక చేస్తున్న ఆలోచనలు ఆఖరుకు నిరుద్యోగులకే కాదు, ప్రైవేటు ఉద్యోగులకు కూడా ఇబ్బంది కరమైన పరిస్థితులు సృష్టిస్తున్నాయి. సహజంగా ఇతర వ్యాపారాలు వేరు. సాఫ్ట్ వేర్ వ్యాపారం వేరు. ఇతర కంపనీలు వేరు. సాఫ్ట్ వేర్ కంపనీలు వేరు. సహజంగా ఫార్మా కంపనీ గురించే మాట్లాడుకుంటే స్ధానికుల ఉద్యోగాలలో ప్రాదాన్యత అంటే ఒక అర్ధం వుంటుంది. ఫార్మా కంపనీ ఏర్పాటు వల్ల లాభం ఎంత వుంటుందో స్ధానికంగా ప్రజలకు అంత నష్టం కూడ వుంటుంది. అందువల్ల ఆ కంపనీ వల్ల నష్టపోయే ప్రాంతాల యువతలో అర్హులైన వారికి ఉపాధి కల్పించడం చాల ముఖ్యం. కాని సాఫ్ట్ వేర్ రంగం అలా కాదు. కాని కర్నాకటలో జరిగిన ఎన్నికల్లో సాఫ్ట్‌వేర్ రంగంలో కూడా ఉపాధి అవకాశాలు స్ధానికులకే కల్పించేలా చట్టం తెస్తామని చెప్పారు. అసెంబ్లీలో చట్టం చేయడానికి ప్రభుత్వం సిద్దమైంది. దాంతో ఇతర సమస్యలు తెరమీదకు వచ్చాయి. అదే జరిగితే కంపనీలు కర్నాకటకు వీడిపోయే ప్రమాదముందన్న ప్రచారం జోరందుకున్నది. దాన్ని కంపనీలు మర్చిపోయేందుకు కర్నాకట ప్రభుత్వం సాఫ్ట్‌వేర్ కంపనీలలో పనిచేసే వారు రోజుకు 14 గంటల పని చేయించాలని చూసే కంపనీలకు వత్తాసు పలికింది. ఆ మధ్య ఇన్ఫోసిస్ అధినేత రోజుకు 14 గంటల పని చేస్తే తప్పేముంది ఓ ప్రకటన చేసి వివాదం రేపారు. దేశ వ్యాప్తంగా అది పెద్ద చర్చ జరిగింది. రచ్చ రచ్చ అయ్యింది. దాంతో అది ఆయన వ్యక్తిగత అభిప్రాయంగా కొట్టిపారేశారు. జనం కూడా మర్చిపోయారు. కాని తాజాగా కర్నాకట ప్రభుత్వం కూడా ఇదే విషయాన్ని మరోసారి గుర్తు చేయడంతో మరోసారి రచ్చ మొదలైంది.

- అలవాటు పడిన ఉద్యోగానిని వదులుకోలేక పని చేస్తారనుకుంటున్నారా!
- ఇష్టం వచ్చినట్లు కొలువులు తీసేస్తుంటాయి.
- మనుగడకు గ్యారెంటీ లేని వ్యాపారం ఐటి
- ఎప్పుడు వుంటుందో! ఎప్పుడు ఊడుతుందో తెలియని కొలువులు!
- కార్మిక చట్టాలు అమలుకు గండికొడతారా!
- 8 గంటల సమయం దాటితే ఓవర్ టైమ్ అంటారు.
- ఐటి కంపెనీలు ఇప్పటికే 10 నుంచి12 గంటలు పని చేయిస్తున్నారు.
- 14 గంటల పని చేయించడం అన్యాయం.
- పని ఒత్తిడి విపరీతంగా పెరిగిపోయింది.
- చాలీ చాలని జీతాలు.
- వర్క్ ఫ్రమ్ హెూం పేరుతో కాల్చుకుతింటున్నారు.
- ఆఫీసులకు వచ్చి 14 గంటల పని ప్రతిపాదనలు తెస్తున్నారు.
- యువత జీవితాలతో ఆడుకోవద్దు.
- వారి భవిష్యత్తును ఆగం చేయొద్దు.
- చిన్న వయసులోనే అనేక ఆరోగ్య సమస్యలతో ఐటి ఉద్యోగులు సతమతమౌతున్నారు.

**సాంకేతిక విద్య అందుబాటులోకి రావడం ఏమిటో గాని యువత జీవితాలను తారు మారు చేస్తున్నాయి.**

ఉన్నత చదువులు మంచి ఉద్యోగాలు అన్న సంబరమే తప్ప జీవితంలో వారికి సంతోషం మిగలడం లేదు. సహజంగా ఏ శారీరక పరిశ్రమ చేసే కూలీకైనా పనిచేసి ఇంటికి వచ్చారంటే మరునాటి వరకు ఎలాంటి ఆలోచన లేకుండా జీవితం గడుస్తుంది. కాని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల పరిస్థితి కడుపు చించుకుంటే కాళ్ల మీద పడేలా వుంటుంది. పేరు వీకెండ్ తప్ప వారంలో ఏడు రోజులు డ్యూటీ ద్యాస తప్ప మరొకటి వుండదు. ఎప్పుడైతే వర్క్ ఫ్రమ్ హెూం అంటూ పనులు మొదలయ్యాయో! అప్పటి నుంచి వారి జీవితాల్లో ఆనందం లేకుండాపోయింది. నిజానికి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల జీతాలు లెక్కలోకి తీసుకొని మాట్లాడుకుంటాం. కాని వారి జీవితాల్లో ఎదురయ్యే సమస్యలను గురించి ఎవరూ చర్చించుకోరు. ఐదంకెల జీతం ముందు సమస్యలన్నీ బలాదూర్ అనుకుంటారు. అసలు చిక్కంతా అక్కడే వుంది. వారంలో రెండు రోజులు సెలవులు. కాని ఆ రెండు రోజులను కూడా మిగతా ఐదు రోజుల్లో వారి నుంచి వసూలు చేస్తున్నారన్న సంగతి మనం మర్చిపోతాం. మన దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగానైనా కార్మికుల చట్టాలన్నవి గొప్పగా వున్నాయి. ఒక వ్యక్తి రోజుకు ఎన్ని గంటలు పనిచేయాలన్నదానిపై కూడా ఒక లెక్క వుంది. సహజంగా అసంఘటిత రంగంలో సమయం కనిపించదు. కాని ఉదయం పనికి వెళ్లిన వ్యక్తి సాయంత్రం ఇంటికి చేరుతుంటారు. కాని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగాలు వచ్చిన తర్వాత పరిశ్రమలలో పనిచేసే కార్మికులకన్నా దుర్భరమైన జీవితాలే అనుభవిస్తున్నారు. కాకపోతే పైకి కార్మికుడిలా కనించకపోవచ్చు. కాని కార్మికుడికన్నా ఎక్కువ కష్టం చేయాల్సివస్తోంది. సమస్యలను ఎదుర్కొవాల్సివస్తుంది. ఇప్పటికే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు 10 గంటల నుంచి12 పని చేస్తున్నారు. నిజానికి మన దేశంలో ఏ పనైనా 8 గంటలు మాత్రమే వుంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఇదే విర్తంపజేస్తున్నారు. కాని సాఫ్ట్‌వేర్ రంగం వచ్చిన తర్వాత ఎనమిది గంటలు కాస్త 10 గంటలైంది. యువత కూడా అందుకు అంగీకరించారు. ఎందుకంటే వారంతంలో శనివారం కూడా సెలవు దొరుకుతుండడంతో జీతాలు కూడా సమృద్ధిగా వుండడంతో ఒప్పుకున్నారు. కాని సాఫ్ట్‌వేర్ రంగం ఎంత విస్తరించిందో, అంతే విధంగా ఆ రంగం వైపు పెద్ద ఎత్తున యువత మళ్లింది. అందరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు కావడమే మొదలైంది. కంపనీల సంఖ్య తగ్గింది. నిరుద్యోగుల సంఖ్య పెరిగింది. దాంతో జీతాలు దిగివచ్చాయి. ఒకప్పుడు ఏడాదికి రెండు లక్షల ప్యాకేజీకి కూడా యువత క్యూ కడుతున్నారు.

**ఓ వైపు తక్కువ జీతాలైనా సరే పనిచేస్తుంటే ఇప్పుడు కొత్తగా 14 పనిగంటలను తెరమీదకు తేవడాన్ని ఐటి ఉద్యోగులు తప్పు పడుతున్నారు.**

ప్రజలకు మేలు చేయాల్సిన నిర్ణయాలు తీసుకోవాల్సిన పాలకులు కూడా ఇలా కంపనీలకు మేలు జరిగే విధంగా ఆలోచనలు చేయడం సరైంది కాదన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. శారీరక శ్రమ చేసేవారికన్నా, మైండ్ వర్క్ చేసేవారు తొందరగా అలసిపోతారు. పైగా ఆనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. కూర్చున్న చోట నుంచి కదలకుండా పది గంటలు పనిచేయడమే పెద్ద సమస్య. అయినా ప్రతి ఉద్యోగి అదనంగా మరో రెండు గంటలు పనిచేయాలన్న నిబంధనలు తెచ్చినా పనిచేస్తున్నారు. ఇక వర్క్ ఫ్రమ్ హెూం వల్ల మేలు జరుగుతందనుకుంటే, ఉద్యోగులు తీవ్రమైన మానసిక సంఘర్షణలకు గురౌతున్నారు. ఇంట్లో వుండి పనిచేస్తున్నామనే తృప్తి తప్ప, ఎన్ని గంటలు పనిచేస్తున్నామనే ఆలోచన లేకుండా రోజంతా పనిచేస్తున్నారు. పైగా వర్క్ ఫ్రమ్ హెూం వల్ల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న ఒత్తిడితో కుటుంబ సభ్యులకు సమయం ఇచ్చేంత తీరిక లేకుండాపోతోంది. ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో కనీసం వారంలో ఒక్క రోజైనా కుటుంబంతో గడిపే అవకాశం వుండేది. ఇప్పుడు రోజూ ఇంట్లో వున్నట్లే అయినా, కుటుంబానికి సమయం ఇవ్వలేక సతమతౌతున్నారు. ఇదిలా వుంటే గత కొంత కాలం క్రితం వరకు ఆఫీసుకు రాకున్నా ఫరవాలేదన్న కంపనీలు మళ్లీ ఖచ్చితంగా వారంలో మూడు రోజులైనా ఆఫీసులకు రావాలంటూ కొత్త ఒత్తిడి చేస్తున్నాయి. కరోనా సమయంలో చాలా మంది సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు తమ తమ ఇండ్లకు వెళ్లిపోయారు. అక్కడి నుంచే పనులు చేశారు. ఇప్పుడు మళ్లీ కంపనీలకు తప్పకుండా రావాలంటే జీతాలు పెగలేదు కాని బెంగుళూరులో పెరిగిన ఇంటి అద్దెలు జీతంలో సగం సమర్పించుకోవాల్సి వస్తుంది. జీతమంతా ఇంటి అద్దెలకే ఊడ్చుకుపోతోందని సతమతమౌతుంటే, రోజుకు 14 గంటల పని అని పిడుగులాంటి వార్తలు వినాల్సిరావడంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. భవిష్యత్తులో వారు మానసిక సమస్యలే కాదు, విపరీతమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే ప్రమాదముంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY
బుధవారం 24-07-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 96 రూ॥ 6.00

# 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ

- 25వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్న భట్టి
- బీఏసీ సమావేశంలో సమావేశాల ఎజెండా ఖరారు



హైదరాబాద్,నేటిధాత్రి:
ఈ నెల 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 25వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 26, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 31వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలుపనుంది. బుధవారం పంటల

10 లో



# కొన్ని మెరుపులు.. మరికొన్ని విరుపులు

## కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలు



- 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్
- వ్యవసారంగానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం
- నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి
- స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు
- మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
- పన్ను ఆదాయంఅంచనా రూ.28.83 లక్షల కోట్లు
- ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా
- అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు
- అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయింపు
- పోలవరం పూర్తిచేసేందుకు వాగ్దానం
- బీహార్‌లో మౌళిక వసతుల కల్పనలకు భారీగా కేటాయింపులు
- బంగారం, ఫోన్స్ యాక్సరీస్‌పై సుంకాలు తగ్గింపు



న్యూఢిల్లీ,నేటిధాత్రి:
కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలతో

10 లో

### బంగారం, సెల్‌ఫోన్లపై సుంకాల తగ్గింపు

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
బంగారం, వెండితో పాటు మొబైల్ ఫోన్ల ధరలు కూడా తగ్గనున్నాయి. మొబైల్ ఫోన్లు, మొబైల్

10 లో

### విద్యారంగానికి భారీగా కేటాయింపులు

ఉన్నత విద్యకు 3శాతం వడ్డీతో రుణాలు

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
విద్యాశాఖకు కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చేసింది. విద్య, ఉద్యోగ, స్కిల్

10 లో

### గృహ నిర్మాణాలకు ప్రోత్సాహం

- 10లక్షల కోట్లతో కోటిమందికి ప్రయోజనం
- ముద్రా రుణాల పరిమితిని పెంచుతూ నిర్ణయం

10 లో



# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

## తెలంగాణ పదం లేకుండానే బడ్జెట్

- విభజన చట్టంలో తెలంగాణకు ఎందుకీ అన్యాయం
- తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం
- పార్లమెంటులో ఎంపిలు నిరసన తెలియచేస్తాం
- కిషన్ రెడ్డి రాజీనామా చేసి నిజాయితీ నిరూపించుకోవాలి
- బడ్జెట్ కేటాయింపులపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- పలుమార్లు ప్రధానికి కలిసి కోరినా గుండుసున్నా
- తెలంగాణపై ఉన్న కక్షను బయట పెట్టుకున్న మోడీ
- పోలవరం కోసం నిధులు ఇచ్చి... పాలమూరుకు ఇవ్వరా

హైదరాబాద్,నేటిధాత్రి:
కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష తో పాటు కక్షను కూడా ప్రదర్శిం చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ ఇంతగా

6 లో

# ఎమ్మెల్యే లాస్యనందితకు అసెంబ్లీ నివాళి

- సభలో సీఎం రేవంత్ సంతాప తీర్మానం
- ఇలాంటి తీర్మానం ప్రవేశ పెట్టాల్సి రావడం బాధాకరం
- సాయన్న ఆశయాలను ముందుకు తీసుకు వెళతామని ప్రకటన
- కేటీఆర్ఆర్, పలువురు మంత్రులు తదితరుల సంతాపం



హైదరాబాద్,నేటిధాత్రి:
దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు తెలంగాణ శాసనసభ ఘనంగా నివాళి అర్పించింది. బడ్జెట్ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే.. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపంగా సీఎం రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ

6 లో

# బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

- ఎపి, బీహార్‌ల కోసమే బడ్జెట్ పెట్టారు
- మండిపడ్డ కాంగ్రెస్ ఎంపీలు



న్యూఢిల్లీ,నేటిధాత్రి:
కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారని కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య, గడ్డం వంశీకృష్ణలు అన్నారు. ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కోసమే

6 లో

# గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నివాళి



హైదరాబాద్,నేటిధాత్రి:
అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే

6 లో

### విపక్షనేత ఆర్‌కు ఛాంబర్

స్పీకర్ తీరుపై కేటీఆర్ అసహనం

6 లో



## ఇది యువతరం కలలను నెరవేర్చే బడ్జెట్

లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రధాని నరేంద్రమోదీ స్పందన

10 లో

## ఉపాధి కల్పనకు నూతన అధ్యాయం

యువత, మహిళల సాధికారతకు పెద్దపీట : అమిత్‌షా

10 లో



10 లో

## కుర్సీ బచావో బడ్జెట్.. నిర్మలమ్మ బడ్జెట్‌పై రాహుల్ పెదవి విరుపు..!

అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు

# కేసీఆర్ దిశానిర్దేశం

కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం ప్రారంభం

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు, నిరుద్యోగ సమస్యలు, రుణమాఫీ తదితర అంశాలపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలి : కేసీఆర్



హైదరాబాద్ ,నేటిధాత్రి:
బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం ప్రారంభమైంది. తెలంగాణ భవన్‌లో జరుగుతున్న ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు, పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహాన్ని ఖరారు చేయనున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు, నిరుద్యోగ సమస్యలు, రుణమాఫీ తదితర అంశాలపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని ప్రభుత్వం ముందు ఉంచనుంది బీఆర్ఎస్ పార్టీ. దాదాపు 10 కీలకమైన అంశాలను చర్చించడానికి పట్టుబట్టాలని ఒత్తిడి తీసుకురానున్నట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలు అమలు చేసే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నది. ప్రతిపక్షంలో ఉండగా ఆయా వర్గాలను మభ్యపెట్టి, అధికారంలోకి రాగానే అన్నింటినీ అమలు చేస్తామని అలవికాని

6 లో



# తెలంగాణ పేరు కూడా ప్రస్తావించరా

- బడ్జెట్‌లో ఇంతగా వివక్ష చూపడం దారుణం
- కేంద్రబడ్జెట్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్
- అసెంబ్లీ సమావేశాలను కుదించడంపై హరీష్ ఆగ్రహం

6 లో

## పేద, మధ్య తరగతి ప్రజలకు నేరుగా ప్రయోజనాలు

- ఉపాధి అవకాశాలు పెంచేందుకు అవసరమైన చర్యలు
- 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం అందించే లక్ష్యం
- బడ్జెట్ కేటాయింపులపై ఆర్థిక నిపుణుల అంచనాలు



న్యూఢిల్లీ,నేటిధాత్రి:
2024-25 వార్షిక బడ్జెట్‌లో పేద, మధ్య తరగతి

6 లో

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం



10 లో

- ఒక్క కేటాయింపు కూడా లేకపోవడం దారుణం
- ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా మిగిలింది సున్నా
- స్వీయ అస్తిత్వమే మనకు శ్రీరామరక్ష అన్న కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం

# నేటిధాత్రి
## వరంగల్ హన్మకొండ



24-07-2024 బుధవారం

# రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి



**నడికూడ, నేటిధాత్రి :**
వ్యవసాయ విస్తరణ అధికారి పవన్ కళ్యాణ్. రాయపర్తి, నర్సక్కపల్లి,పులిగిల్ల గ్రామాల్లో నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి కోరారు. గతంలో రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల పేర్లు ఎమైనా తప్పులు ఉంటే సరిచేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 30 వ తేదీ వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే కొత్త పాస్ బుక్ లు పొందిన రైతులు 1. పాస్ బుక్ 2. ఆధార్ కార్డు, 3. నామినీ ఆధార్ కార్డు, 4. దరఖాస్తు ఫారం తీసుకుని రాయపర్తి రైతు వేదికలో ఇవ్వాలని తెలిపారు. రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 5 వరకు చివరి తేదీ ఉందని తెలిపారు.

# చెరువుకట్ట పగుళ్లతో భయపడుతున్న గ్రామస్థులు

- నాలుగునెలలు గడవకముందే మళ్ళీ పగుళ్ళు
- వర్షాభావం పెరగకముందే సమస్య పరిష్కరించాలని రైతుల వేడుకోలు



**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలో పెద్ద చెరువుకు మళ్ళీ ప్రమాదం పొంచివుంది. గత ఏడాదిలో కురిసిన భారీ వర్షాలకారణంగా ఎక్కువ మోతదులో నీళ్లు చేరడంతో చెరువుకట్టకు గండిపడి కట్ట తెగడం జరిగింది. గతంలో గ్రామ రైతులు భారీ పంట నష్టాన్ని,మత్యకారులు భారీ నష్టాన్ని ఎదుర్కొన్నారు. కూలి పనులులేక వ్యవసాయ పనులు జరగక రైతులు తీవ్రఇబ్బందులను ఎదుర్కొన్నారు. గతంలో కట్ట మరమ్మత్తులు చేపట్టినప్పటికి కనీసం నాలుగు నెలలు గడవకముందే పగుళ్ళు ఏర్పడటం గ్రామస్థులకు, రైతులను భయందోళకు గురవుతున్నారు. మొన్న రెండురోజులు కురిసిన వర్షాల కారణంగా దాదాపు సగంకంటే ఎక్కువగా చెరువులో నిరుచేరడం జరిగింది. అయితే ఇక్కడే వచ్చింది చిక్కు గతంలో పని చేపట్టిన కాంట్రాక్టరు పనితనం ఇక్కడే కనపడుతున్నదని చెప్పవచ్చు. చెరువు తెగితే మళ్ళీ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని మళ్ళీ పంటనష్టం ఏర్పడి కరువు వస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు. ఇది మొదటలో ఉన్నప్పుడే ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామప్రజలు స్థానిక అధికారులను నాయకులను వేడుకుంటున్నారు.

# రోడ్డు ఇలా...ప్రయాణం ఎలా!

- ఇదేమి రోడ్డు.... ప్రయాణికులకు నరకం
- ప్రయాణం.... ప్రమాదం



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలం మాందారిపేట కూడలి నుండి భూపాలపల్లికి పోయే తారు రోడ్డు గుట్టల వద్ద టైర్ యొక్క గుంతలు పడి అతిప్రమాదకరంగా ఉంది. పరకాల రహదారి మార్గంలోనిమాందారిపేట-పరకాల రోడ్డు పైకి వస్తే వాహన దారులు భయభ్రాంతులకు గురై ప్రయాణం సాగిస్తున్నారు ఈ రహదారిపై



వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుంది ముఖ్యంగా భారీ వాహనాల వల్ల రోడ్డు టైర్ గుంతలు పడి ప్రయాణం సాగడం నరక యాతన పడుతున్నారు వాహనాలు రోడ్డుపై ప్రయాణించడం ప్రమాదకరంగా మారింది. టు వీలర్ వాహనాలు ప్రమాదాలు జరిగి ఆసుపత్రి పాలవుతున్నారు. రోడ్డు గుంతలుగుంతలుగా మారి కంకర తేలి వాహన దారులకు నరకాన్ని చూపుతున్నాయి ఈ రోడ్డు సంవత్స రాలుగా ప్రయాణికులు నరక యాతన పడుతున్నారు ఆర్ అండ్ బీ పరిధిలో ఈ రోడ్డు మరమ్మత్తులు చేయలేదు రోడ్డు గురించి అధికారులు సైతం పట్టించుకోవడం లేదు. రాత్రి సమయంలో ప్రమాదం జరగడం ఖాయం. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు మార్గాన్ని సకాలంలో పూర్తి చేయాలని కోరుతున్నారు.

# ఉచిత 'థైరాయిడ్' పరీక్షా వైద్య శిబిరము




**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి:**
మీరు థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్నారా? హనుమకొండలోని, శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో తేదీ: 25-7-2024 నాడు సిరి మెడికేర్ థైరోకేర్ వారి పర్యవేక్షణలో ఉదయం 10.30 గంటల నుండి 12 గంటల వరకు 35సం,, పైయి పడినవారికి ఉచిత థైరాయిడ్ టి ఎస్ హెచ్ పరీక్షలు చెట్లపెల్లి నరేందర్ చే నిర్వహించబడును. కావున భక్తులు, థైరాయిడ్‌తో బాధపడుతున్న వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని టి ఎస్ హెచ్ రక్త పరీక్షలు చేయించుకోవాలని థైరాయిడ్ ఎక్కువగా ఉన్నవారు జనరల్ మెడిసిన్ డాక్టర్ సలహాలు ఇవ్వబడునని, సిరి మెడికేర్ థైరోకేర్ నిర్వాహకులు చెట్లపెల్లి నరేందర్ తెలియజేశారని ఒక ప్రకటనలో సాయిబాబా మందిర్ చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ శర్మ తెలియజేశారు.

# బీఆర్టీయు ఆశా యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక





**నర్సంపేట, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా ఆశా యూనియన్ (బిఆర్టియు అనుబంధ) నూతన జిల్లా కమిటీని ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.సంతోష, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడుగా గోనె యువరాజు, జిల్లా అధ్యక్షురాలుగా కలువాల లలిత, ఉపాధ్యక్షురాలు పెండోట నాగమణి, ప్రధాన కార్యదర్శి గోలి సంధ్య, సహాయ కార్యదర్శి దుండి మహేశ్వరి, కోశాధికారి తడుగుల సంధ్య, కమిటీ సభ్యులుగా రాయపూర్ రామ, నీలం పద్మ పావనిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నిరంతరం ఆశల సమస్యల కోసం పనిచేస్తామని మాపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న ఆశలకు రాష్ట్ర జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండారి మంజుల రాష్ట్ర నాయకులు భవాని,అనిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలందించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా
- నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్.



**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు మెనూ ప్రకారం అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని గైనిక్, పీడియాట్రిక్, డయాలసిస్, జనరల్ వార్డులలో తిరుగుతూ పరిస్థితులను,పరిశీలించి, గైనిక్ వార్డులో జరిగిన ప్రసావాల వివరాలను తెలుసుకొని సాధారణ ప్రసావాలు జరిగేలా కృషి చేయాలని డాక్టర్లను కోరారు. డయాలసిస్ విభాగంలో ప్రతిరోజు రోజు రోగులకు చేస్తున్న సేవల రికార్డులను పరిశీలించారు. ప్రతి రోజు రోగులకు అందిస్తున్న సేవలను నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని వైద్యులకు సూచించారు. నూతనంగా నిర్మించిన ఆసుపత్రిలో డయాలసిస్ విభాగం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఆసుపత్రి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్ ను ఆదేశించారు. దవాఖాన నిర్వహణకు సంబంధించిన రికార్డులు ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఫార్మసీని సందర్శించి మందుల స్టాక్ వివరాల రికార్డ్స్, ఈ ఔషధి మందుల పంపిణీ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ కృష్ణవేణి,ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ గోపాల్,వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిషన్ నాయక్,విభాగాల డాక్టర్లు విరిన్,మనోజ్ లాల్ తదితరులు ఉన్నారు.

# రైతురుణమాఫీ అమలు కాలేదని ఆందోళనపడకండి

## రైతువేదికల్లో రైతులు సమస్యను పరిష్కరించు కోండి



**శాయంపేట నేటిధాత్రి:**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి రెండులక్షల రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతగా ప్రస్తుతం లక్షలోపు రుణమాఫీ జరుగుతున్నది, ఏదేని కారణం వల్ల ఎవరైనా రైతుకు రుణమాఫీ కానట్లైతే రైతులు ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదు. శాయంపేట రైతువేదికలో ఏర్పాటు చేసినటువంటి సహాయ కేంద్రంలో మీయొక్క దరఖాస్తును సమర్పించగలరు, దరఖాస్తు వెంట విధిగా ఆధార్ కార్డు కాపీ, మీయొక్క వివరాలు, మీయొక్క సమస్య, ఫోన్ నంబరు తదితర వివరాలు ఇవ్వగలరు.

# ప్రభుత్వ పాఠశాలలు పర్యటించిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**పరకాల, నేటిధాత్రి :**
పరకాల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల పట్టణంలో ఉన్న ఎంపీపీస్ మల్లారెడ్డి పల్లె ప్రభుత్వ స్కూల్ రేకుల బడితో ఉంది పైకప్పులు హెూల్స్ పడి స్కూల్లో వాటర్ నిలిచిపోవడం వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే నూతన బిల్డింగు నిర్మించాలి. అలాగే పరకాల పట్టణంలో ఉన్న బాయ్స్ హై స్కూల్ ఆవరణంలో నీరు నిలిచిపోవడం వల్ల విద్యార్థులు కనీసం స్కూల్ లోపలికి వెళ్లే పరిస్థితి లేదన్నారు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్ ల్,ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్,పట్టణ కార్యదర్శి కోయిల సాయి తేజ,రామ్ చరణ్ పాల్గొన్నారు.

# 22వ డివిజన్లో మెడికల్ క్యాంప్



**నేటిధాత్రి, వరంగల్ తూర్పు :**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధి 22వ డివిజన్ పోచంమైదాన్ అంగన్వాడి సెంటర్ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి హాజరై మెడికల్ క్యాంప్ ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ కుమారస్వామి మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు వస్తాయని వివరిస్తూ స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అలాగే అందరూ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి



**నర్సంపేట (టౌన్), నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 7నెలలు దాటిన ఇప్పటికీ విద్యరంగానికి విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం బాధాకరం. విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో విద్యారంగ సమస్యలు పేరుకపోయాయని ముఖ్యమంత్రి పర్యవేక్షణలో విద్యాశాఖ ఉండడం వలన పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కారం కావడం లేదని పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి కొమ్ముక రవి ఆరోపించారు. అకడమిక్ ఇయర్ ప్రారంభమైన నేటికీ పుస్తకాలు విద్యార్థులకు అందలేదని అన్నారు. గత ప్రభుత్వ పాలల్లో విద్యారంగం విధ్వంసానికి గురైందని ఆ అనుభవాల నుండి ప్రభుత్వం మేల్కొని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించి సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేసార తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు నెంబర్స్ మెంటల్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు డివిజన్ నాయకులు సాయి, గణేష్, రవితేజ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా తయారీ, అమ్మకం, రవాణా దారులకు అవగాహన



**పరకాల, నేటిధాత్రి :**
పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచనల మేరకు పరకాల,నడికుడ మండలాలకు చెందిన గుడుంబా తయారీ, రవాణా మరియు అమ్మకం దారులకు అవగాహనా సదస్సును పరకాల పోలీస్ స్టేషన్లో ఆర్డీఓ డాక్టర్ కె.నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడుంబా తయారీ,రవాణా,అమ్మకం దారులందరిచేత ఇకపై చేయనని ప్రమాణం చేయించ



డమే కాక,ఇకపై చేసినచో చట్టపరమైన చర్యలతో పాటుగా ప్రభుత్వం నుండి లభించే అన్నిరకాల సదుపాయాలు (కరెంట్, నీళ్లు, రేషన్), ప్రభుత్వం నుండి పొందుతున్న సంక్షేమ పథకాలు (పెన్షన్, గృహ లక్ష్మి వంటి అభయ హస్తం స్కీం )నిలుపుదల చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదని వారివద్దనుండి ఒప్పంద పత్రాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీపీ కిషోర్ కుమార్,మున్సిపల్ కమీషనర్ నర్సింహాస్వామి, ఎంపిడిఓ ఆంజనేయులు, ఏఇ సత్యనారాయణ, ఎక్సైజ్ సీఐ తాతాజీ,ఎస్ఐ రమేష్,పోలీస్ ఎక్సైజ్ ఎస్సైలు జ్యోతి,డి.సులోచన,ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మండల కేంద్రంలోని రోడ్ల దుస్థితి పట్టించుకోని అధికారులు

**కారేపల్లి, నేటిధాత్రి :**
ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రము లోని పెద్దమ్మ తల్లి గుడి వెనుకలగల రోడ్డు బురద మయమైనాయి గ్రామంలో ఉన్న వారు మంచి నీళ్ళు తీసుకొని వేళ్ళు టకు అను నిత్యం ఆ రోడ్డు వేంటనే వేళ్ళు తుంటారు రోడ్డు నడువలెని పరిస్తితిలో బురదమయమై ఉన్న అనేక ఇబ్బందులు పడుతు నడుస్తున్నారు మండల కేంద్రంలోనే ఉన్న గాని పట్టించుకున్నా నాదుడె లేరని పరిసరాల్లో మినరల్ ప్లాంట్ నుండి పరిసరాల్లో ఉన్న ప్రజలు వర్షా కాలంలో ఆ రోడ్డు పైనే వేళ్ళలంటే నరకయాతన అనుభవిస్తున్నారు అదేవిధంగా ఆర్ సిఎం చర్చ్ కాలనిలో రోడ్డు కూడా బురద మాయం అయిపొయింది రాత్రి సమయంలో ఆ రోడ్డు పైనే వేళ్ళలంటే బురద లో ఇబ్బందులు పడుతు వేళ్ళ వెలసిన దుర్భర పరిస్థితి నెలకొంది చర్చ్ కాలనీ రోడ్డు లోకాలని వాసులు నడుచుకుంటూ వెళ్ళాలంటే వీధిలైట్లు లేక చీకటి లో వేళ్ళపరిస్తితి ఉన్నది ఇలాంటి దుర్భర స్థితిలో ఉన్న రోడ్లు మండల కేంద్రంలో అనేక రోడ్లు బురద మాయంగ ఉన్నాయి వాటిని పట్టించు కున్న వారే లేరు ఇప్పటికైనా అధికారులు స్పందించి వేంటనే రోడ్లు పరిశీలించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోని రోడ్డు నిర్మాణం చేపట్టాలని కారేపల్లి మండల కేంద్రంలోని ప్రజలు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

- అన్ని వర్గాల ప్రజలకు అండగా మోడీ 3.0 బడ్జెట్
- ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు



**జమ్మికుంట, నేటిధాత్రి :** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి ఏర్పడ్డాక ఈరోజు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ బడ్జెట్‌పై స్పందించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత లక్ష్యంగా పనిచేస్తుందని, దానికి అనుగుణంగా ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా కేంద్ర బడ్జెట్ రూపొందించారని సంపత్ రావు కితాబిచ్చారు. ముఖ్యంగా దేశానికి అన్నం పెట్టే రైతన్నను రాజు చేయాలనే ఉద్దేశంతో, వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలానే లక్ష్యంతో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకరావడానికి బడ్జెట్ లో పెద్దపీట వేయడం జరిగిందని సంతోషించారు. మహిళా సాధికారత దిశగా మహిళలను ప్రోత్సహించడం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపారని, బడ్జెట్ లో మహిళలకు అత్యధిక నిధులు కేటాయించడం దానికి నిదర్శనమని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, మానవ వనరుల అభివృద్ధి, సామాజిక న్యాయం, ఉత్పత్తి సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక వసతులు, పరిశోధన అభివృద్ధి, అత్యధిక సంస్కరణలు, తదితర అనేక విషయాలను పరిధిలోకి తీసుకొని కేంద్ర బడ్జెట్ ను రూపొందించాలని, దీని ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిన ప్రభుత్వంగా చరిత్రలో నిలుస్తుందని సంపత్ రావు అన్నారు. ఈ బడ్జెట్ ను దేశ ప్రజలు సంతోషంగా స్వాగతిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

# దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న ప్రైవేట్ గణిత అధ్యాపకుడు



**హనుమకొండ, నేటిధాత్రి :** ఇటీవల అనారోగ్యముతో బాధపడుతున్న నలంద డిగ్రీ కళాశాల నిరుపేద గణిత అధ్యాపకుడు తాటిపాముల తిలక్ (43)కు కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని తోటి గణిత అధ్యాపకులు కలిసి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని సమకూర్చడం జరిగింది. ఆ ఆర్థిక సహాయాన్ని మంగళవారం మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ చేతుల మీదుగా తాటి పాముల తిలక్ కుటుంబానికి అందించారు. తిలక్ తండ్రి తన 18 వ ఏటా చనిపోవడం, తనకు తోడు నీడలా ఉన్న తమ్ముడు రెండు నెలల క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. దీనితో తన కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. తన తల్లి గారైన కోటీశ్వరి (62)కు తన కుమారుడి వైద్య ఖర్చులు మరియు తనకు సేవలు చేయడం కష్టంగా మారింది. ఈ బాధాకరమైన దినస్థితిలో ఉన్న తిలక్ కుటుంబానికి అండగా నిలబడడం కోసం కాకతీయ యూనివర్సిటీ గణిత అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి నాగయ్య తిలక్ మిత్రులు సతీష్, యాకూబ్ పాషా కాకతీయ యూనివర్సిటీ గణిత విభాగ సీనియర్ ఆచార్యులు మరియు రిజిస్ట్రార్ ఆచార్య పి మల్లారెడ్డి సహాయ సహకారాలతోటి లక్ష రూపాయలను రాష్ట్రంలోని అధ్యాపకుల ద్వారా సేకరించారు. మంగళవారం అధ్యాపకులు తిలక్ ఆరోగ్య పరిస్థితిని కుటుంబ పరిస్థితినీ తెలుసుకున్నారు. ఇంతటి నిరుపేద కుటుంబంలో ఉన్న తిలక్కు రేషన్ కార్డు కూడా లేకపోవడం బాధాకరమైన విషయమని ఎమ్మెల్యేకి విన్నవించుకున్నారు. అధ్యాపకులు ఎమ్మెల్యే మురళి నాయక్ ను తిలక్ కుటుంబానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. వృత్తిరీత్యా డాక్టర్ అయిన మురళీ నాయక్ త్వరలో తిలక్ కు మెరుగైన వైద్యం కోసం ప్రయత్నం చేస్తానని తెలిపారు. తిలక్ త్వరలో కోలుకోవాలని, వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ టీ నాగయ్య అధ్యాపకులు సతీష్, రమేష్ యాకూబ్ పాషా, నరేష్, భాస్కర్, నరహరి, యుగంధర్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే లాస్యనందితకు అసెంబ్లీ నివాళి

- సభలో సీఎం రేవంత్ సంతాప తీర్మానం
- ఇలాంటి తీర్మానం ప్రవేశ పెట్టాల్సి రావడం బాధాకరం
- సాయన్న ఆశయాలను ముందుకు తీసుకు వెళతామని ప్రకటన
- కేటీఆర్ఆర్, పలువురు మంత్రులు తదితరుల సంతాపం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు తెలంగాణ శాసనసభ ఘనంగా నివాళి అర్పించింది. బడ్జెట్ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే.. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపంగా సీఎం రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇలాంటి బాధాకరమైన తీర్మానం ప్రవేశపెట్టాల్సి వచ్చినందుకు చింతిస్తున్నట్లు చెప్పారు. లాస్య నందిత తండ్రి సాయన్న తనకు అత్యంత సన్నిహితులు, ఆప్తులు. చాలా సంవత్సరాలు మేం కలిసి పనిచేశాం. ఎమ్మెల్యేలుగా ప్రజాక్షేత్రంలో పనిచేశాం. సాయన్న కంటోన్మెంట్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఆయన మరణించడంతో తండ్రి వారసత్వాన్ని, బాధ్యతలను నెరవేర్చేందుకు ఆయన కుమార్తె లాస్య నందిత ప్రజాజీవితంలోకి వచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కంటోన్మెంట్ ప్రజలు, మహిళల తరఫున చిత్తశుద్ధితో పోరాడతారని భావించాం. కానీ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. తలకు తీవ్ర గాయమై చనిపోయారని వైద్యులు చెప్పారు. ఆ కుటుంబానికి ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. కంటోన్మెంట్ ప్రజల హృదయాల్లో సాయన్న, లాస్య నందిత శాశ్వతంగా నిలిచిపోతారు. వారు చేయాలనుకున్న పనులను ఈ ప్రభుత్వం పూర్తిచేస్తుంది. ఆమె మృతిపట్ల సంతాపం ప్రకటిస్తున్నాను. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని సీఎం రేవంత్ చెప్పారు. ఏడాది వ్యవధిలోనే తండ్రీకుమార్తెలు మృతిచెందడం చాలా బాధాకరమని భారాస ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. లాస్య నందిత మృతికి సంతాపంగా శాసనసభలో ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంపై ఆయన మాట్లాడారు. సాయన్న మరణించిన తర్వాత ఆ కుటుంబానికి అండగా ఉంటామని అప్పటి సీఎం కేసీఆర్ సభలో హామీ ఇచ్చారు. దాని ప్రకారం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన కుమార్తె లాస్య నందితకు అవకాశం కల్పించారు. రాజకీయాలకు అతీతంగా అందరితో సాయన్న కలిసి ఉండేవారు. తండ్రి ఆశీస్సులు, పార్టీ అండతో నందిత బ్రహ్మాండమైన
మెజార్టీతో గెలిచారు. ఆ తర్వాత నల్గొండ జిల్లాలో ఆమె ప్రయాణిస్తున్న వాహనానికి ప్రమాదం జరిగింది. ఆ సమయంలో లాస్య నందిత తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఆ తర్వాత ఆమె ఇంట్లో లిఫ్ట్ ప్రమాదం జరిగింది. అక్కడికి కొద్దిరోజులకే ఓఆర్ఆర్‌పై రోడ్డుప్రమాదంలో చనిపోయారు. వరుసగా పగబట్టినట్లే ఈ ఘటనలు జరిగాయి. మంచి వ్యక్తిత్వం, విద్యార్హతలు కలిగిన లాస్య నందిత ప్రజలకు ఎంతో సేవ చేస్తారని భావించాం. ఆ కుటుంబానికి అండగా ఉంటాం అని కేటీఆర్ అన్నారు. కంటోన్మెంట్‌లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందిత.. తన నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించాలనే తాపత్రయం, తపన ఆమెలో ఉండేదని ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ గుర్తు చేశారు. లాస్య నందిత మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. సాయన్న తన నియోజకవర్గం పేరుతోనే పిలవబడేవారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఆయన సుపరిచితుడు. అందరితో మంచి సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి. ఆయన బిడ్డలు కూడా ఎంతో చురుకుగా ప్రజాక్షేత్రంలో ఉండేవారు. ప్రజల మన్ననలు పొందారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అందరిని ప్రత్యక్షంగా కలిసి, మీ అందరి సహకారం, సూచనలు, సలహాలు కావాలని అడిగేది. నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించాలని తపనతో ఉండేది ఆమె అని వివేకానంద్ గౌడ్ పేర్కొన్నారు. నేను కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు సాయన్న సీనియర్ ఎమ్మెల్యే. హైదరాబాద్ పరిధిలోని మా 15 మంది ఎమ్మెల్యేల్లో వారు సీనియర్. ప్రభుత్వాన్ని ఈ విధంగా ప్రశ్నలు అడగాలి. ప్రజా సమస్యలు ఇలా లేవనెత్తాలని చెప్పి ప్రోత్సహించారు సాయన్న. సాయన్న ఎంతో అండగా ఉండేవారు. తనకు సాయన్న సహకారం అందించినట్లే నందితకు కూడా సహకారం అందించాలని అనుకున్నాం. కానీ ఆమె మరణించడం బాధాకరం. కవాడిగూడ కార్పొరేటర్‌గా గెలిచినప్పుడు కూడా ఆమె 150 మంది కార్పొరేటర్లతో కూడా మంచి పేరు సంపాదించుకున్నారు. జీహెచ్ఎంసీ జనరల్ బాడీ మీటింగ్‌లో కూడా లాస్య నందిత సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె ఎంతో అంకితభావంతో పని చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆమె కుటుంబానికి అండగా ఉంటాం అని ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మన నుంచి దూరం కావడం బాధాకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికైన లాస్య నందిత మృతి చెందడం బాధాకరం. తన తండ్రి సాయన్న ఆశయాలు నెరవేర్చాలని లాస్య నందిత రాజకీయరంగ ప్రవేశం చేశారు. లాస్యనందిత ప్రజా సేవ చేయాలనే ఆత్రుతతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ మనం నుంచి దూరమైంది. అతి చిన్న వయసులో శాసనసభలో అడుగుపెట్టిన నందితకు పెద్దలంటే ఎంతో గౌరవం ఉండేది. నిజంగా హడావిడిగా ఉంటూ సందడి చేసేది ఆమె. నందిత మృతిపట్ల సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పలువురు మంత్రులు, ప్రతిపక్ష నేతలు దివంగత నేత, కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే సాయన్న కుటుంబాన్ని గుర్తుచేసుకున్నారు. ఆమె తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న చనిపోయిన ఏడాదిలోపే లాస్య కూడాచనిపోవడం చాలా బాధాకరం అన్ని విచారం వ్యక్తం చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభను బుధవారానికి వాయిదా వేసారు.

అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు

# కేసీఆర్ దిశానిర్ద్దేశం

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం ప్రారంభమైంది. తెలంగాణ భవన్‌లో జరుగుతున్న ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు, పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహాన్ని ఖరారు చేయనున్నారు.
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు, నిరుద్యోగ సమస్యలు, రుణమాఫీ తదితర అంశాలపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని ప్రభుత్వం ముందు ఉంచనుంది బీఆర్ఎస్ పార్టీ. దాదాపు 10 కీలకమైన అంశాలను చర్చించడానికి పట్టుబట్టాలని ఒత్తిడి తీసుకురానున్నట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలు అమలు చేసే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నది. ప్రతిపక్షంలో ఉండగా ఆయా వర్గాలను మభ్యపెట్టి, అధికారంలోకి రాగానే అన్నింటినీ అమలు చేస్తామని అలవికాని హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులెత్తేస్తున్న కాంగ్రెస్‌పై తీరును ఎండగట్టాలని నిర్ణయించింది.



### అసెంబ్లీలో బీఆర్ఎస్ లేవనెత్తే ప్రధాన అంశాలు

1) నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు, జాబ్ క్యాలండర్ విడుదల కోరుతూ ఉద్యమించిన ఉద్యోగార్థులపై ప్రభుత్వ దమనకాండ
2) శాంతిభద్రతల నిర్వహణలో వైఫల్యం
3) చేనేత కార్మికుల ఆత్మహత్యలు.. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి
4) ఆరు గ్యారెంటీల అమలు.. శాసనసభలో చట్టబద్ధత
5) రైతు రుణమాఫీ అమలులో ఆంక్షలు-నష్టపోతున్న రైతాంగం
6) పంటల మద్దతు ధరకు అదనంగా బోనస్ చెల్లింపుపై ప్రభుత్వ వైఫల్యం- రైతు భరోసా చెల్లింపులో జాప్యం వల్ల రైతాంగం ఎదురొంటున్న ఇబ్బందులు
7) గ్రామాలు, పట్టణాలకు నిధుల విడుదలలో అలసత్వం %-% పారిశుధ్య నిర్వహణ సరిగా లేక కుంటుపడుతున్న ప్రజారోగ్యం
8) ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలలో జాప్యం ఫలితంగా విద్యార్థులు ఎదురొంటున్న సమస్యలు

# విపక్షనేత కేసీఆర్‌కు ఛాంబర్

## స్పీకర్ తీరుపై కేటీఆర్ అసహనం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కేటాయించిన ఛాంబర్‌పై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గత సమావేశాల సందర్భంగా ఇన్నర్ లాబీలోని ఎల్‌వోపీ కార్యాలయాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తొలగించిన విషయం తెలిసిందే. ఔటర్ లాబీలో ఎల్‌వోపీకి ఛాంబర్ ఏర్పాటు చేశారు. రెండు రూమ్‌లు కలిపి ఒకే రూంగా అసెంబ్లీ సిబ్బంది మార్చేశారు. అయితే రూం మధ్యలో టాయిలెట్ పెట్టి వాడుకోవడానికి అనుకూలంగా లేకుండా చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ఈ అంశాన్ని బీఏసీలో లేవనెత్తాలని మాజీ మంత్రి హరీష్‌రావుకు కేటీఆర్ సూచించారు.



స్పీకర్‌ను కలిసి అభ్యంతరం వ్యక్తం చేయాలని కేటీఆర్ నిర్ణయించారు

# తెలంగాణ పేరు కూడా ప్రస్తావించరా

- బడ్జెట్‌లో ఇంతగా వివక్ష చూపడం దారుణం
- కేంద్రబడ్జెట్ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్
- అసెంబ్లీ సమావేశాలను కుదించడంపై హరీష్ ఆగ్రహం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కేంద్ర బడ్జెట్‌లో మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ పేరు కనీసం కూడా ప్రస్తావించలేదని.. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని కేంద్రబడ్జెట్‌లో మొత్తంగా గుండు సున్న ఇచ్చారని మాజీ మంత్రులుసిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డిలు విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింటలో మాట్లాడుతూ... ఏపీకి అన్ని నిధులు ఇచ్చారు దానికి తాము ఏం అనటం లేదని, తెలంగాణలో కూడా 9 వెనకపడిన జిల్లాలు ఉన్నాయని.. వాటికి ఎందుకు నిధులు విడుదల చేయటం లేదని నిలదీశారు. ఇది పూర్తి నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.
కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే బాధ కలుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ పదమే ఉచ్ఛరించలేదు.. ఆంధ్రప్రదేశ్ పేరును అనేకసార్లు ఉచ్ఛరించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. తెలంగాణ అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డితో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. పోలవరం త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఏపీ రాజధానికి డబ్బులు ఇస్తామన్నారు. రాయలసీమతో పాటు ఆంధ్రాలోని వెనుకబడిన జిల్లాలకు డబ్బులు ఇస్తమన్నరు. ప్రత్యేకంగా ఈ విషయాలను ప్రస్తావించడం సంతోషమే కానీ తెలంగాణ విషయం ఏమైంది. మరి ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది. కేంద్రంతో సత్సంబంధాలు మెయింటెన్ చేస్తున్నాం. మోదీకి దగ్గరగా ఉన్నాం.. కేంద్ర మంత్రులను రోజు కలుస్తున్నామని చెప్పారు. కనీసం తెలంగాణ ప్రస్తావన కూడా లేదు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకు అన్యాయం చేశారని హరీశ్‌రావు ఆగ్రహం వెలిబుచ్చారు. తెలంగాణలో కూడా వెనుకబడిన జిల్లాలు ఉన్నాయి. విభజన ట్టం ప్రకారం తెలంగాణలో 9 జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు చొరవ చూపడం లేదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఎందుకు మొండి చేయి చూపుతున్నారు. తెలంగాణ ప్రజలంటే కేంద్రానికి, బీజేపీకి ఎందుకింత నిర్లక్ష్యం. పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వొచ్చు కదా..? జాతీయ ప్రాజెక్టు ఊసేలేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావన లేనే లేదు. తెలంగాణకు మొత్తానికి గుండు సున్నా ఇచ్చారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం తీరని అన్యాయం చేయడం జరిగింది. తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు.. తెలంగాణకు నిధుల్లో వాటా తేవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇకపోతే శాసనసభ సమయాన్ని వాళ్ల పథకాల్లాగే ఎత్తేస్తున్నారని దుయ్యబట్టారు. నాలుగు
రోజుల్లో బడ్జెట్ సమావేశాలు ముగించాలని చూస్తున్నారని చెప్పారు. గతంలో వీరే 15 రోజులు ఉండాలని డిమాండ్ చేసేవారని గుర్తుచేశారు. నిరుద్యోగుల ఎజెండా పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున తాము అడిగామన్నారు. తెలంగాణ గవర్నర్ దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక దారుణాలు, దొంగతనాలు జరుగుతున్నాయని విమర్శిం చారు. ఆరు గ్యారెంటీల మీద చర్చ పెట్టాలని తాము అడిగామని చెప్పారు. రుణమాఫీ మీద మొదటి సంతకం అన్నా రని... ఇప్పుడు అందరికి ఇవ్వకుం డా సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పల్లె ప్రగతి పట్టణ ప్రగతి గాలికి వదిలేశారన్నారు. రాష్ట్రం మొత్తం విష జ్వరాలు ఉన్నాయన్నారు. లోకల్ బాడీలకి ఒక్క రూపా యి ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. ఫీజు రియింబర్స్ మెంట్ ఇవ్వటం లేదని.. మొత్తం 9 అంశాల మీద చర్చ పెట్టాలి అడిగామని హరీశ్‌రావు గుర్తుచేశారు. గతంలో బడ్జెట్‌పై 4 నుంచి 8 రోజుల వరకు మాట్లాడిన సందర్భా లున్నాయి. మొత్తం పద్దులపై రెండు రోజుల్లో చర్చ జరగాలట. 15 డిమాండ్లపై ఒక్క రోజులోనే చర్చ పూర్తి చేయాలట. బ్జడెట్ మీద కూడా ఒకే రోజు చర్చ చేపట్టి, అదే రోజు సమాధానం ఇస్తారట. ఎన్నికల హామీ లపై శాసనసభలో కూడా చర్చించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు.. ఇదే కాంగ్రెస్ పార్టీ నాయకులు 10 రోజులు, 12 రోజులేనా సభ అని మాట్లాడారు. ఇప్పుడేమో నాలుగు రోజులకు కుదించేస్తున్నారు. జాబ్ క్యాలెండర్, గ్రూప్ -2, 3 పోస్టులు పెంచాలని, వీటిపై చర్చ పెట్టాలని స్పీకర్ ముందు ప్రతిపాదన పెట్టాం. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతీయువకులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. నిరుద్యోగులపై అక్రమ కేసులు పెడుతున్నారు. నిరుద్యోగు సమస్యలపైనే చర్చ చేపట్టాలని మేం గట్టిగా డిమాండ్ చేశాం. ఇదే విషయాన్ని మొన్న గవర్నర్‌కు కూడా చెప్పామని హరీశ్‌రావు గుర్తు చేశారు. శాంతి భద్రత నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది. మర్డర్లు, అత్యాచారాలు, చైన్ స్నాచింగ్‌లు పెరిగాయి. గత పదేండ్లు రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహ ణ బాగుండే. ఈ ఏడు నెలల కాలంలో మాత్రం భయపడే పరిస్థితితులు వచ్చాయి. చేనేత కార్మికుల ఆత్మహత్యలు, వీరి విషయం లో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేశాం. ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని, చట్టబద్ధత తెస్తామని చెప్పారు. మన ఊరు మన బడి కార్యక్రమాలను ఆపేశారు. పెండింగ్ బిల్లులు త్వరగా మంజూరు చేయాలని కోరామని హరీశ్‌రావు తెలిపారు.

# బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష..కక్ష

- తెలంగాణ పదం లేకుండానే బడ్జెట్
- పలుమార్లు ప్రధానికి కలిసి కోరినా గుండుసున్నా
- తెలంగాణపై ఉన్న కక్షను బయట పెట్టుకున్న మోడీ
- పోలవరం కోసం నిధులు ఇచ్చి... పాలమూరుకు ఇవ్వరా
- విభజన చట్టంలో తెలంగాణకు ఎందుకీ అన్యాయం
- తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం
- పార్లమెంటులో ఎంపిలు నిరసన తెలియచేస్తాం
- కిషన్ రెడ్డి రాజీనామా చేసి నిజాయితీ నిరూపించుకోవాలి
- బడ్జెట్ కేటాయింపులపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష తో పాటు కక్షను కూడా ప్రదర్శించారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ ఇంతగా దగా జరగలేదన్నారు. తాము పలుమార్లు ప్రధానిని, కేంద్రమంత్రులను కలసి విన్నివించినా..ప్రధాని
మోడీ పెద్దన్నగా అండగా ఉండాలని కోరినా తీవ్ర నిర్లక్ష్యం చూపారని మండిపడ్డారు. దీనిపై రేపటి శాసనసభలో కేంద్రానికి వ్యతిరేకంగా తీర్మానం చేస్తామని అన్నారు. అలాగే తమ నిరసనలు కొనసాగిస్తా మని అన్నారు. 8 సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజల పట్ల మోడీ కక్ష సాధింపు చర్యలకు దిగారని, ఇందుకు నిరసనగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మంత్రులు పొన్నం పరభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో కలసి కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారని మండిపడ్డారు. 'మా ప్రభుత్వంలోని మంత్రులు 18 సార్లు దిల్లీకి వెళ్లారు. తెలంగాణకు అవసరమైన నిధులు ఇవ్వాలని స్వయంగా నేను ప్రధానికి విజ్ఞప్తి చేశా. కానీ, తెలంగాణ పదం పలకడానికి కేంద్రం ఇష్టపడటం లేదు. మొదటి నుంచి ప్రధాని మోదీ తెలంగాణ పట్ల కక్ష కట్టారు. ఇప్పటి వరకు ఆర్ఆర్ఆర్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏ రంగానికీ సహకారం అందించలేదు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని ప్రధాని అనుకుంటున్నారు.
బడ్జెట్‌లో బిహార్, ఏపీని మాత్రమే పట్టించుకున్నారు. ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదు. 8 సీట్లు ఇచ్చి తెలంగాణ ప్రజలు భాజపా పట్ల వివక్ష చూపలేదు. 8 సీట్లు ఇవ్వడం వల్లే మోదీ ప్రధాని కుర్చీలో ఉన్నారు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వలేమని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ రాశారు. అలాంటప్పుడు కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు? కేంద్రమంత్రి పదవి కోసం కిషన్‌రెడ్డి.. తెలంగాణ హక్కులను మోదీ వద్ద తాకట్టుపెట్టి ప్రజలను మోసం చేస్తున్నారు. పోలవరానికి నిధులిచ్చిన కేంద్రం.. పాలమూరు-రంగారెడ్డికి ఎందుకు నిధులు ఇవ్వట్లేదు?తెలంగాణపై కేంద్రం చూపించే వివక్ష మంచిది కాదు'అని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిందని మండిపడ్డారు. తెలంగాణపై కేంద్రం కక్ష సాధించినట్లుందని.. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ' ప్రధాని తెలంగాణకు వస్తే స్వాగతం పలికి పెద్దన్న పాత్ర పోషించమని అడిగాను. పెద్దన్నలా ఉండాల్సిన ప్రధానికి ఇది సరికాదు. ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని నిధులు అడిగాం. ప్రధాని మోదీని నేనే మూడుసార్లు కలిసి అడిగాను. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను మెరుగుపరుద్దామని ప్రధానితో చెప్పాను. అయినా తెలంగాణకు అన్యాయం జరిగింది. మా మంత్రులు కూడా కేంద్ర మంత్రులను కలిశారు. 18 సార్లు ఢిల్లీ వెళ్లి నిధులు ఇవ్వాలని కోరాం.. తెలంగాణ ఏర్పాటు పట్ల మోదీకి ఉన్న కక్షను మరోసారి చాటారు' అని రేవంత్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఎన్నిరకాలుగా కేటాయింపులు చేయాలో అన్ని రకాలుగా కేటాయించారు. ఏపీకి ఎందుకు నిధులు ఇస్తున్నారు..? అని మేం అడగడం లేదు. పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్టు ఏపీకి నిధులు కేటాయించారు. తెలంగాణ విషయంలో ఇంత కక్ష ఎందుకు?. గుజరాత్‌కు ఎలా నిధులు కేటాయించారో,మూసీకి అలా నిధులు కేటాయించామని ప్రధాని మోదీని అడిగాను. హైదరాబాద్‌కు నిధులు ఇస్తే దేశ ఎకానమికి ఉపయోగపడుతుందని మోదీకి వివరించాను. పదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఐటీఐఆర్ కారిడార్ మరుగున పడింది. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ స్లోగన్ బోగస్ అని బీజేపీ నిరూపించింది. వికసిత్ భారత్‌లో మా రాష్ట్రం ఉండదా?' అని కేంద్రంపై రేవంత్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'కేంద్ర బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్‌లాగా ఉంది. ఇంత కక్షపూరిత బడ్జెట్ గతంలో ఎప్పుడూ లేదు. తెలంగాణ ఓట్లు, సీట్లు మాత్రమే బీజేపీకి కావాలని ఎన్నికల ముందే చెప్పాను. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించి మోదీ మంత్రివర్గం నుంచి తప్పుకోవాలి. ప్రతి రాష్ట్రంలో ఐఐఎం ఉంది. తెలంగాణకి ఇవ్వండి అని లేఖ రాశాను. తెలంగాణకు ఐఐఎం ఇవ్వము అని ధర్మేంద్ర ప్రధాన్ మూడు రోజుల క్రితం
లేఖ రాశారు. కేంద్ర బడ్జెట్ ఏపీ, బీహార్ కోసమే పెట్టినట్టు ఉంది. కుర్చీ లాలూచీలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. మా ఎంపీలతో పార్లమెంట్‌లో నిరసన తెలియచేస్తాం. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు చూస్తూ ఊరుకోరు. ఏపీ పునర్విభజన చట్రంలో ఏపీకి ఇవ్వాల్సిన అంశాలతో పాటు తెలంగాణకి ఇవ్వాల్సిన అంశాలు ఉన్నాయి. బడ్జెట్ సవరించే అవకాశం ఉంది. బడ్జెట్ సవరించి మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఫార్మా విలేజ్ నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలి. బీజేపీ చేతకానీ తనం, బానిస మనస్తత్వం వల్ల తెలంగాణ అన్యాయం అవుతోంది' అని కేంద్రంపై రేవంత్ మండిపడ్డారు.

# పేద, మధ్య తరగతి ప్రజలకు నేరుగా ప్రయోజనాలు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
2024-25 వార్షిక బడ్జెట్‌లో పేద, మధ్య తరగతి ప్రజలకు నేరుగా ప్రయోజనాలు కల్పించే అంశాలు లేనప్పటికి.. దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు, యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లుగా చెప్పుకోవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఉపాధి, నైపుణ్య శిక్షణ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, మధ్యతరగతి ప్రజలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రకటించారు. 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం అందించాలని లక్ష్యంగా పెట్టుకోవడంతో.. రానున్న రోజుల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ.. ఉన్నత చదువుల కోసం తీసుకునే రుణాలపై వడ్డీ రాయితీలను బడ్జెట్‌లో ప్రకటించారు. వ్యవసాయంలో ఉత్పాదకత, స్థితిస్థాపకత, ఉపాధి, నైపుణ్యం, తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించారు. పన్నుల శ్లాబుల విషయంలో పెద్ద ఊరట లేనప్పటికీ.. స్టాండర్డ్ డిడక్షన్ విషయంలో కొంత ఊరటనిచ్చారు. ప్రస్తుతం స్టాండర్డ్ డిడక్షన్ రూ.50 వేలుగా ఉండగా.. ఆ మొత్తాన్ని రూ.75 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. స్టాండర్డ్ డిడక్షన్ మొత్తాన్ని 50 శాతం పెంచినట్లయ్యింది. దీంతో రూ.17,500 వరకు పన్ను ఆదా చేసుకోవచ్చని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. సున్నా నుంచి రూ.3 లక్షల వరకు పన్ను భారం లేదు. రూ.3-7 లక్షల వరకు 5 శాతం పన్ను, రూ.7-10 లక్షల వరకు 10 శాతం పన్ను, రూ.10-12 లక్షల వరకు 15 శాతం పన్ను, రూ.12-15 లక్షల 20 శాతం పన్ను, రూ.15 లక్షల పైన 30 శాతం పన్ను పడనుంది. ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపుతో మొబైల్ ఫోన్లు, ఛార్జర్ల ధరలు తగ్గనున్నాయి. బంగారం, వెండితో చేసిన ఆభరణాల ధరలు తగ్గనున్నాయి. తోలుతో చేసిన సామాగ్రి ధరలు తగ్గనున్నాయి. క్యాన్సర్‌కు సంబంధించిన మూడు రకాల ఔషధాలను కస్టమ్ డ్యూటీ ఫ్రీగా ప్రకటించారు. దీంతో మూడు రకాల ఔషధాలు తక్కువ ధరకు లభించనున్నాయి. మహిళలు, బాలికలకు లబ్ది చేకూర్చే పథకాలకు రూ.3 లక్షల కోట్లకు పైగా నిధుల కేటాయింపు చేపట్టారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికుల కోసం రెంటల్ సిస్టమ్‌లో డార్మిటరీ వసతి సౌకర్యం తీసుకుని వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకారం జిల్లాలకు వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చే ప్యాకేజీ ప్రకటించారు. బీహార్‌లో వివిధ రహదారుల
ప్రాజెక్టుల కోసం రూ.26,000 కోట్లు కేటాయింపు చేపట్టారు. పీపీపీ పద్ధతిలో బీహార్ అభివృద్ధికి ఆర్థిక సహాయం దక్కనుంది. బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు ప్రకటించారు. 5 రాష్ట్రాల్లో కొత్త కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ కానుంది. బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక పథకం దక్కనుంది.
గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉపాధి అవకాశాలు వేగవంతంపై ప్రత్యేక దృష్టి పెట్టారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నివాళి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గన్ పార్కు వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై తెలంగాణ, జోహర్ తెలంగాణ అమరవీరులకు జోహార్.. జోహార్.. అంటూ నినదించారు. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం గన్ పార్కు నుంచి అసెంబ్లీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం దరూ నడుచుకుంటూ వెళ్లారు.అమరవీరులకు నివాళులర్పించిన వారిలో కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి, పాడి కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ముఠా గోపాల్, తలసాని శ్రీనివాస్ యాదవ్, కేపీ వివేకానంద్ గౌడ్, కాలేరు వెంకటేశ్, గంగుల కమలాకర్, మాగంటి గోపీనాథ్, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, అనిల్ జాదవ్, మల్లారెడ్డి, చింతా ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

- ఏపీ, బీహార్‌ల కోసమే బడ్జెట్ పెట్టారు
- మండిపడ్డ కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారని కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య, గడ్డం వంశీకృష్ణలు అన్నారు. ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కోసమే బడ్జెట్ పెట్టినట్లు ఉందని విమర్శించారు. వాళ్ల ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే రెండు రాష్ట్రాలకు కేటాయింపులు చేశారని మండిపడ్డారు. ఢిల్లీ వేదికగా మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ... విభజన చట్టం గురించి చాలసార్లు ప్రస్తావించారు కానీ తెలంగాణ అన్న పదం కూడా వాడలేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్ మినహా 9 జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా గుర్తించినప్పటికి తెలంగాణకు కేటాయింపులు లేవని.. ఈవిషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించడంలో తమకు అభ్యంతరం లేదు, కానీ తెలంగాణకు కేటాయింపులు లేకపోవడం బాధాకరమని చెప్పారు. పాలమూరు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తిచేయాలని సీఎం, మంత్రులు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని అన్నారు. విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీల ప్రస్తావన లేకపోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని, ఇద్దరు మంత్రులు ఉన్నారు అయిన తెలంగాణకు దక్కింది ఏం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి బుద్ధిచెప్పాలని అన్నారు. తెలంగాణ హక్కుల సాధనకు అందరూ ఎంపీలు కలిసికట్టుగా పోరాడేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఎంఐఎం ఎంపీలను కలిసి ఉమ్మడి పోరటాలపై చర్చిస్తామని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధనకు అలుపులేని పోరాటం చేస్తామని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. తెలంగాణకు కేటాయింపుల్లో కేంద్రంలోని బీజేపీ పూర్తిగా విఫలమైందన్నారు వంశీకృష్ణ. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీలను సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలపై ఎలాంటి కేటాయింపులు లేవని అన్నారు. బ్జడెట్ లో తెలంగాణ విభజన హామీల ప్రస్తావన లేకపోవడం బాధాకరం అన్నారు. గత పదేండ్లలో బీజేపీ, బీఆర్ ఎస్ లు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాయన్నారు ఎంపీ వంశీకృష్ణ. మంగళవారం ప్రవేశపెట్టిన బ్జడెట్? పూర్తి పొలిటికల్ బ్జడెట్ అ న్నారు ఎంపీ వంశీకృష్ణ.బీజేపీకి మద్దతిస్తున్నందుకే ఆంధ్రప్రదేశ్,బీహార రాష్ట్రాలకు నిధులు వరద పారించారన్నారు. దేశంలో నిరుద్యోగం భారీగా పెరిగిపోయిం దన్నారు. బడ్జెట్ లో యువతను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పార్లమెంట్ లో కొట్లాడి తెలంగాణకు నిధులు తెస్తామన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.

# మాజీ ఎమ్మెల్యే జయరాములు ఇంటి ఏరియాలో కరెంటుకు సుస్తీ



**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే జయరాములు ఇంటి ఏరియ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి 33వ వ వార్డు లో సీనియర్ జర్నలిస్ట్ పోలిశెట్టి బాలకృష్ణ ఇంటిదగ్గర దాదాపు రోజు 3 గంటల నుండి 4 గంటల వరకు కోత విధిస్తున్నారు. ముందస్తు సమాచారం ప్రజలకు ఇవ్వకుండా విద్యుత్ కోత విధించడంపై విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ ఉన్న ప్రజలకు నివాస గృహాలలో కొందరికి ఇన్వీట ర్లు లేవు. వర్షాకాలంలో దాదాపు విద్యుత్ కోత విధించడం వల్ల ఫ్యాన్లు తిరగకపోవడంతో దోమలు కుట్టి విష జ్వరాలకు గురి అయి అయినా సందర్భాలు ఉన్నాయ ని ప్రజలు తెలిపారు . వనపర్తి జిల్లా కేంద్రం మొత్తం విద్యుత్ సరఫరా ఉన్న 33 వ వార్డుల్లో మాత్రమే విద్యుత్ కోత సుత్తి సుస్తీ ఉన్నదని కోత విధిస్తున్నారని కాలనీ ప్రజలు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి జిల్లా కలెక్టర్ 33 వార్డులో మాజీ ఎమ్మెల్యే జయరాములు ఇంటి దగ్గర విద్యుత్ కోతకు సంబంధించి %ఎబ% ఎక్కడ లోపం ఉన్నదో సమీక్ష నిర్వహించి విద్యుత్ కోత లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు

# ఘనంగా బీఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**జైపూర్, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో మంగళవారం భారతీయ మజ్దూర్ సంఘ్ 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్టీపీపిలో కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం బిఎంఎస్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాయకులు సీహెచ్. వెంకటేశ్వర్లు, బోడకుంట శ్రీధర్, సురేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పట్టణ కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు శేరి బాల నారాయణ గుప్త

**చేర్యాల, నేటిధాత్రి :**
వానకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల పట్టణ కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు శేరి బాల నారాయణ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా బాల నారాయణ గుప్త మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ..మలేరియా, డెంగ్యూ, చికెన గున్యా వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని తెలిపారు. నిలువ నీటిలో అబేట్ వేయాలన్నారు. ప్రజలు దోమలు కుట్టకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.జ్వరాలు వస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇండ్లలో ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటితో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. తడి, పొడి చెత్తను పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. దోమల వ్యాప్తితో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి వార్డులోని ఇంటింటికి తిరుగుతూ దోమల వ్యాప్తిపై మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు



చేపట్టాలని సూచించారు. అపరిశుభ్ర వాతావరణంలో బ్లీచింగ్, క్లోరైడ్ పిచికారీ చేయాలనీ మున్సిపల్ అధికారులను కోరారు.

# వినతి పత్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని హైదర్ నగర్‌లోని రామ్ నరేష్ నగర్ ప్రాంతానికి చెందిన మాణిక్యంకు సోమవారం రోజు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్,హైదర్నగర్ 123 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియా మక పత్రాన్ని అందజేశారు. అలాగే ఇదే ప్రాంతానికి చెందిన సూర్యం మారుతికు మార్ కు సైతం ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామక పత్రాన్ని జగదీశ్వర్ గౌడ్ అంద జేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.మాపై ఎంతో నమ్మ కంతో ఈ పదవులను అప్పగించేందుకు సహకరించిన కాంగ్రెస్ సీనియర్ నాయ కులు కూన సత్యంగౌడ్ కి,వర్కింగ్ ప్రెసిడెంట్ మహిళా నాయకురాలు శిరీష సత్తూర్ కు ప్రత్యేక ధన్యవాదములు



తెలి యజేసుకుంటున్నట్లు ఈ పదవులను పొందిన ఇరువురు పేర్కొన్నారు.అంతే కాకుండా గత కొన్ని సంవత్సరాలుగా మా పెద్దన్న జగదీశ్వర్ గౌడ్ మాపై ఉంచిన నమ్మకాన్ని అమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి మా వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు ఈ సంద ర్భంగా హృదయపూర్వక ధన్యవాద ములను తెలియజేసుకుంటున్నట్లు తెలిపారు.

# చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గుమ్మడి శ్రీదేవి

**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గుమ్మడి శ్రీదేవి నీ నియమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, రాష్ట్రంలో గత డిసెంబర్లో కొలువుదిరిన కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటివరకు ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది, నూతన కమిటీలకు కార్యవర్గాలను ప్రకటిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది దానిలో భాగంగానే చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీ జనరల్ మహిళకు కేటాయించడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవికి చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సోమవారం రోజున ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ చైర్మన్ పదవి రావడానికి సహకరించిన భూపాలపెల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, అలాగే పరోక్షంగా ప్రత్యక్షంగా సహకరించిన రాష్ట్ర నాయకులకు



జిల్లా నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాయల చంద్రశేఖర్ ఆశయ సాధన కోసం పోరాడుదాం

## సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద జిల్లా నాయకురాలు కల్పన

**భద్రాచలం, నేటిధాత్రి :**
రామచంద్రుని పేట జరిగిన రాయల చంద్రశేఖర్ సంతాప సభ దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న అధ్యక్షతన జరిగింది సమావేశాన్నిదేశించి మాసు లైన జిల్లా నాయకురాలు కల్పనా మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ విద్యార్థి దశ నుంచి 50 సంవత్సరాలు ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం గుడి బిడి గుడిసెల కోసం భూమి కోసం గుత్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం ఈ దేశ ప్రజల అవసరాల కోసం పనిచేశాడు చంద్రశేఖర్ ఆశయ సాధన కోసం పోరాటాలు చేస్తామని అన్నారు భారత



విప్లవ ఉద్యమం కోసం కుటుంబమంతా విప్లవం దారి నడిచిందని వారి మరణం భారత విప్లవానికి తీరని లోటు అని అన్నారు ఈ కార్యక్రమంలో కల్లూరు వెంకటేశ్వర్లు వార్డు నెంబర్ వెంకట నరసమ్మ కుమారి వీరభద్రం దశ రాజు లక్ష్మీదేవి ముత్యాల అక్క గంగరాజు నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

# కడవేరుకు క్లస్టర్‌కు ఏఈఓను వెంటనే నియమించాలి

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి

**చేర్యాల, నేటిధాత్రి :**
చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు, పోతిరెడ్డిపల్లి గ్రామాల క్లస్టర్ కు ఏఈవో లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నియమించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి ఏఈఓ లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే జిల్లా వ్యవసాయ అధికారి స్పందించి వెంటనే నియమించాలని పలుమార్లు జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రాలు అందించినప్పటికీ నేటి వరకు ఏఈఓ ను నియమించలేదని వెంటనే ఏఈఓ ను నియమించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.

# ఆధ్వర్యంలో డ్రై డే కార్యక్రమం

**చిట్యాల, నేటిధాత్రి :**
చిట్యాల మండలంలోని ఎల్లేటి రామయ్య పల్లి గ్రామంలో జయశంకర్ భూపాల పల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్ , అంగన్వాడి వర్కర్, ఆశా వర్కర్ సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు తగు సూచనలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రత..చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వ్యర్థాల సంక్రమణ నిర్వహణ, సురక్షిత త్రాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్ల పరిశుభ్రంగా ఉంచుకోకపోతే సీజనల్ వ్యాధుల బారిన పడక తప్పదన్నారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి..మీ చుట్టూ పరిసర ప్రాంతాలలో నీటిని



నిల్వ ఉంచకుండా చూసుకుంటే దోమల బెడద నుండి తప్పించుకొని సీజనల్ వ్యాధులు సోకకుండా ఆరోగ్యంగా ఉండడానికి ఆస్కారం ఉంటుందన్నారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ..గ్రామంలోని కాల్వలలో, ఖాళీ ప్రదేశాల్లో చెత్త చెదారం వేయకుండా ఉండాలన్నారు. అదే విధంగా ఇంటి చుట్టూ డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, పాత కుండలు లాంటి వాటిలో నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిని తీసేసి దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలి అని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ ప్రతిభ ఆశా వర్కర్ విశాల సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులు ఉమా గ్రామ ప్రజలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ వెహికల్ లో బొటానికల్ గార్డెన్ పరిశీలన

**భద్రాచలం, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ బొటానికల్ గార్డెన్స్ లోని వివిధ ప్లాంటేషన్స్, అధునాతన అటవీ అభివృద్ధి విధానాలపై తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య మంగళవారం ఎలక్ట్రికల్ వెహికల్‌పై పర్యటించి పరిశీలించారు. విశాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ పార్కును పూర్తిస్థాయిలో పరిశీలించి, అందులో పెంచుతున్న మొక్కలు, వాటి ప్రాధాన్యతను ఫారెస్ట్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న వివిధ పనులను ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు వివరించారు. తెలంగాణ



రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ ఫారెస్ట్ కార్పొరేషన్ ద్వారా త్వరలో వినూత్న అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు. అటవీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అడవుల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతామన్నారు. ఫారెస్ట్ కార్పొరేషన్ ద్వారా టూరిజం అభివృద్ధి కూడా చేపడతామన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రణాళికలు రూపొంద పడుతున్నాయని, త్వరలోనే సమావేశం జరిపి అటవీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

# ఘనంగా బీఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవం

**మంచిర్యాల, నేటిధాత్రి :**
మంగళవారం రోజున బిఎమ్ఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం 8 గంటల కు మంచిర్యాల జిల్లా బి ఎమ్ ఎస్ కార్యాలయం చిన్నంబటివాడ 100 ఫీట్ రోడ్ ,4 వ రోడ్డు భగత్ సింగ్ నగర్ బి ఎం ఎస్ జిల్లా కార్యాలయం నందు మంచిర్యాల జిల్లా బిఎంఎస్ అధ్యక్షులు లక్షెట్టి కమలాకర్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసి తదనంతరం మంచిర్యాల్ జిల్లా ఫ్లైఓవర్ దగ్గర గోదావరి రోడ్డు లేబర్ అడ్డా బాగా రద్దీగా కావడంతో మంచిర్యాల ప్రజలకు ఇబ్బందికరంగా ఉండడంతో ఇంకొక సున్నం బట్టి వాడా 100 ఫీట్ రోడ్ నందు బిఎంఎస్ వ్యవస్థాపకులు దత్ పంత్ టెన్డేజి గుర్తుగా నూతన లేబర్ అడ్డాను నామకరణం చేయడం జరిగినది. మరియు ర్యాలీ 100 ఫీట్ లో లేబర్ అడ్డ వద్ద ర్యాలీ నిర్వహించారు



ఈ కార్యక్రమం చేపడుతూ అందరం 70 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం %దీమీ% సంఘటిత మరియు అసంఘటిత అనుబంధ సంఘాల ట్రేడ్ యూనియన్ నాయకులు కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు వారిలో బిఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి మద్దూరి రాజు యాదవ్ , సింగరేణి థర్మల్ పవర్ బి ఎం ఎస్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ కృష్ణారెడ్డి మరియు భవన నిర్మాణ నాయకులు ,పెయింటర్స్ యూనియన్ నాయకులు ,,సెంట్రింగ్ యూనియన్ నాయకులు, సింగరేణి రిటైర్మెంట్ కార్మికులు మరియు సంఘటిత అసంఘటిత కార్మికులు నాయకులు ఈరోజు పాల్గొని స్వీట్లు పంచుకోవడం జరిగింది.

# వంతెన యొక్క తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టిన ఎస్ఐ

**రామడుగు, నేటిధాత్రి :**
కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో ఉన్నటువంటి పాత వంతెన శిథిలావస్థలో ఉండడంతో రామడుగు ఎస్ఐ మామిడాల సురేందర్ తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈసందర్భంగా గత కొన్ని సంవత్సరాలు నుండి ఈవంతెన రెండుసార్లు కూలిపోవడం జరిగినది. ప్రయాణికుల ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటన దృష్టిలో ఉంచుకుని ఎస్సై సురేందర్ సోమవారం రాత్రి 12 గంటల సమయంలో గ్రావిటీ కెనాల్ యొక్క మట్టిని బ్రిడ్జికి తరలించి తాత్కాలిక మరమత్తులు చేపట్టి రాకపోకలకు అంతరాయం లేకుండా చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ




ఎంపీపీ జవ్వాజి హరీష్, దేశరాజుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కోల రమేష్, తదితరులున్నారు.

# ఆర్కేపి ఉపరితల గనిలో ఏఐటీయుసి గేట్ మీటింగ్

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఉపరితల గనిలో మంగళవారం గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఇటీవల ఉపరితల గనికి ఏఐటియుసి నూతన కమిటీని ఏర్పాటు చేయగా నూతన కమిటీ సభ్యులను కార్మికులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ మాట్లాడుతూ... సింగరేణికి నూతన బొగ్గు బావులను కేటాయించాలని రామకృష్ణాపూర్ ఉపరితల గని ఎక్స్టెన్షన్ ప్రాజెక్టుకు త్వరగా పర్మిషన్ తీసుకురావాలని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డిని గత వారంలో కలవడం జరిగిందని అన్నా




రు. 2023బి24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాలను ప్రకటించాలని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఓసి ఫిట్ సెక్రటరీ రామకృష్ణ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాజ్ కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి ఇప్పకాయల లింగయ్య, సిద్ధం బాపు, వెంకటేశ్వర రెడ్డి, సుదర్శన్, బాల్ రెడ్డి, పరందమయ్యా తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో దొంగతనం

## 50 వేల రూపాయల సొత్తు స్వాహా

**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గోవిందాపూర్ గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయంలోని హుండీని పగులగొట్టి సుమారు రూ. 50 వేల వరకు చోరీ చేశారని గ్రామస్థులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# సమస్యలు అధికారులు పట్టించుకోనందుకు బీ.ఆర్ అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేసిన ఐక్యవేదిక

**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి జిల్లా కేంద్రంలో అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉంచినందుకు అధికారులపై ప్రజాప్రతినిధులపై వనపర్తి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చింత కుంట ఏ మి ఏ ఖాదర్ పాషా తెలుగుదేశం పార్టీ కొత్త గొల్ళశంకర్ సిపిఐ రమేష్న్ బొడ్డుపల్లి సతీష్ యాదయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశామని సతీష్ యాదవ్ ఏమి ఏ ఖాదర్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు .రోడ్ల విస్తరణలో భాగంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం పక్కన మురికి కాలువ డేంజర్ డేంజర్ ఉన్నదని అటు ఇటు మొరికి రక్షణ లేదని కూలి పోవడానికి సిద్ధంగా ఉన్నదని కాలువ కూలిపోతే మురికి నీరు జామై రోడ్డుపై ప్రవహించే అవకాశం ఉన్నదని మురికి కాల్వ కట్టకుండా అసంపూర్తిగా వదిలేశారని వారు పేర్కొన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకొని కాలువ నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. పాత బస్టాండ్‌ని రీఓపెన్ ఎం బస్సులు మళ్లీ చాలని కోరారు ప్రయాణికులు వర్షానికి రోడ్డుమీద ఉండ వలసివస్తుందని అన్నారు. వెంటనే దీనికి సంబంధించి ఆర్టీసీ అధికారులపై షాపింగ్ మాల్ కి కిరాయి కి ఇచ్చిన కాంట్రాక్టర్‌పై విచారణ జరపాలని ఖాళీ చేయించి ప్రయాణికులకు పాత బస్టాండ్ ను అందుబాటులోకి



తీసుకురావాలని వారు కోరారు పాలిటెక్నిక్ నూతన భవనం నిర్మాణం. మిగిలిపోయిన రోడ్ల విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రజావాణిలో వనపర్తి సమస్యలపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై అధికారులు పరిష్కరించడం లేదని వారిపై గౌరవ లోకాయుక్తబ్ హైకోర్టు చీఫ్ సెక్రటరీ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా పాలన హైదరాబాద్ ప్రజల తరపున ఫిర్యాదులు చేస్తామని వారు పేర్కొన్నారు బి.15 రోజుల గడువు ఇస్తున్నామని సమస్యల పరిష్కరించినచో వనపర్తి లో ఆందోళన ధర్నాలు ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపడతామని వారు పేర్కొన్నారు.

# ఆర్సీఎం చర్చ్ కాలనీలో దోమల మందు పిచికారి



**కారేపల్లి, నేటిధాత్రి :**
ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలో ఆశ వర్కర్ కళ్యాణి.ఎఎన్ఎమ్ కవిత ఆర్ సిఎం చర్చ్ కాలనిలో మురుగు గుంటల్లో దోమలు నివారణకు మందు పిచికారి చేసినారు.అనంతరం ఆర్ సి ఎం చర్చ్ కాలనిలో ఉన్న వారికి బిపి చెక్అప్ చేసి కాలనీ వాసులకు వర్షా కాలం సిజన్ అయి నందున దోమలు కుట్టి విషజ్వరాలు వచ్చే పరిస్థితి ఉన్నదని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి కాలని వాసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కాంటాక్ట్ కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
మణుగూరు ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి కాంటాక్ట్ కార్మికుల నాలుగు నెలల వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ సామాజిక సేవకులు కర్నే బాబురావు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ కోట. సునీల్ కి మంగళవారం నాడు ఆసుపత్రి ఆవరణలో వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మణుగూరు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి గత నాలుగు నెలలుగా సంబంధిత కాంట్రాక్టర్ జీతాలు చెల్లించడం లేదని వేతనాలు అందక కాంటాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు, దీంతోపాటు కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఈపిఎఫ్ అమలు చేయాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా ఐదో తేదీ నాటికి సంబంధిత కాంట్రాక్టర్ చే రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం వేతన బకాయిలు వారి బ్యాంకు ఖాతాలలో జమ అయ్యేవిధంగా తగు చర్యలు చేపట్టాలని, యూనిఫామ్ కూడా ఇప్పించాలని,ఆసుపత్రి సూపరిడెంట్ ని కోరానని ఆయన కూడా సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంటాక్ట్ కార్మికులు మణి, రమణ, రాణి, ప్రమీల, అన్నపూర్ణ, నాగమణి, హరిబాబు, ముత్తయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# వరుసగా ఫ్లాప్ దర్శకులతో సినిమాలు చేస్తున్న మెగా హీరో

'ముకుంద' చిత్రంతో హీరోగా అరంగ్రేటం చేశాడు మెగా హీరో కొణిదెల వరుణ్‌తేజ్%ా% ఆ తరువాత తొలిప్రేమ, ఫిదా వంటి విజయాలతో యూత్‌లో మంచి క్రేజ్‌ను తెచ్చుకున్నాడు. ఇక గద్దల కొండ గణేష్‌తో మాస్ హీరో అనిపించుకున్న ఈ కొణిదెల వారసుడు ఎఫ్–2, ఎఫ్–3 చిత్రాలతో మంచి కామెడీ టైమింగ్ వున్న హీరోగా ప్రూవ్ చేసుకున్నాడు. అయితే ఈ మధ్య కాలంలో వరుణ్‌తేజ్ నటించిన ఆపరేషన్ వాలంటైన్, గాండీవధారి అర్జున చిత్రాలు బిగ్గెస్ట్ ఫ్లాప్ చిత్రాలుగా నిలిచాయి. అయితే ఇప్పటి వరకు అతని కెరీర్‌లో బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్ అంటూ ఏమీ లేదు. దీంతోపాటు వరుస ఫ్లాప్‌ల తరువాత కూడా ఈ హీరో ఇటీవల ఫ్లాప్ సినిమాలు ఇచ్చిన దర్శకుల సినిమాల్లో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆశ్చర్యంగా వుంది. ప్రస్తుతం పలాస దర్శకుడు కరుణ్‌కుమార్ దర్శకత్వంలో మట్కా పేరుతో ఓ సినిమాలో నటిస్తున్నాడు వరుణ్. ఇటీవల శ్రీదేవి సోడా సెంటర్ వంటి డిజాస్టర్ సినిమాను రూపొందించాడు కరుణ్‌కుమార్. దీంతో పాటు వరుణ్ మరో రెండు సినిమాలు అంగీకరించాడు. రవితేజతో టచ్ చేసి చూడు వంటి ఫ్లాప్ సినిమాను తెరకెక్కించిన విక్రమ్ సిరికొండ దర్శకత్వంలో ఓ చిత్రంతో పాటు నితిన్‌తో మ్యాస్ట్రో చిత్రంతో పాటు లైక్ అండ్ షేర్ వంటి ఫ్లాప్ చిత్రాలను రూపొందించిన మేర్లపాక గాంధీ దర్శకత్వంలో సినిమా చేయడానికి అంగీకరించారు. గత మూడేండ్లలో ఎలాంటి హిట్‌లు లేని దర్శకులతో వరుణ్ వరుస సినిమాలు చేయడం అందర్ని ఆశ్చర్యపరుస్తోంది. సాధారణంగా సినీ పరిశ్రమలో హీరోలు సక్సెస్ చుట్టు తిరుగుతుంటారు. సక్సెస్‌ఫుల్ దర్శకుల సినిమాల్లో నటించడానికే అంగీకరిస్తారు. అయితే వరుణ్ కమిట్‌మెంట్స్ కూసి అందరూ షాక్ అవుతున్నారు. అయితే వరుణ్ స్ట్రాజటీ ఏమిటో ఆయనకే తెలియాలి. ఒకటి, రెండు ఫ్లాప్‌లతోనే వారి ప్రతిభను అంచనా వేయకూడదనే లాజిక్‌ను వరుణ్ ఫాలో అవుతున్నాడు కాబోలు..!



# ఓ వైపు ఆనందం మరోవైపు భయం



మిస్ ఇండియా మీనాక్షి చౌదరి స్పీడ్ చూస్తుంటే.. వచ్చే ఏడాదికి టాప్ హీరోయిన్ అయి కూర్చునేలా ఉంది. ఆమె లైనప్ అలా ఉంది మరి. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుపెట్టిన ఈ అందాలభామ.. రెండో సినిమా 'హిట్ 2'తో హిట్ అందుకున్నది. అక్కడి నుంచి అవకాశాలు ఈ ముద్దుగుమ్మకి క్యూ కట్టాయి. తమిళ అగ్రహీరో విజయ్‌కు జోడీగా తాను నటించిన పాన్‌ఇండియా సినిమా సెప్టెంబర్ 5న విడుదల కానుంది. దుల్కర్ సల్మాన్‌కు జోడీగా నటించిన 'లక్కీభాస్కర్' సెప్టెంబర్ 7న విడుదల కానుంది. విశ్వక్‌సేన్‌తో జతకట్టిన 'మెకానిక్ రాకీ' అక్టోబర్ 31న రానుంది. వెంకటేశ్, అనిల్ రావిపూడిల సినిమాలో కూడా మీనాక్షి చౌదరే కథానాయిక. వీటితోపాటు వరుణ్‌తేజ్ 'మట్కా'. ఈ లైనప్ గురించి మీనాక్షిని అడిగితే 'అంతా గాడ్ గ్రేస్. పైగా చేస్తున్నవన్నీ పాన్ ఇండియా సినిమాలే. ఓ వైపు ఆనందంగా.. మరోవైపు భయంగా ఉంది. అటు యంగ్‌స్టర్స్‌తోనూ, ఇటు సీనియర్ హీరోలతోనూ చేసే ఛాన్స్ బహుశా నాకే దక్కిందేమో..' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి.




# సూర్య బర్త్ డే స్పెషల్
## 'కంగువ' ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్ ఫిక్స్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి కంగువ. సూర్య 42వ ప్రాజెక్ట్‌గా పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానిక శివ దర్శకత్వం వహిస్తున్నాడు. సూర్య బర్త్ డే సందర్భంగా కంగువ ఫస్ట్ సింగిల్‌ను లాంచ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. చెప్పినట్లుగానే ఫస్ట్ సింగిల్ అప్‌డేట్‌ను ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ ఫైర్ సాంగ్‌ను సూర్య బర్త్ డే కానుకగా ఐదు భాషల్లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ పాట 1000 మంది ఆర్టిస్టులతో భారీ స్థాయిలో ఉండబోతుందని కొరియోగ్రఫర్ చెప్పిన విషయం తెలిసిందే. దీంతో సూర్య బర్త్ డే సాంగ్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని తెలిసిపోతుంది. కంగువను స్టూడియో గ్రీన్–యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. 10 భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేస్తోంది.



# డిప్యూటీ సీఎం డేట్స్ కోసం నిర్మాతలు వెయిటింగ్..!

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమితో జతకట్టి ఎన్నికల్లో సంచలన విజయం సాధించారు పవన్‌కళ్యాణ్. జనసేన బరిలో నిలిచిన 21 స్థానాలకు గాను 21 స్థానాలు గెలిచి చరిత్రను తిరగరాశాడు జనసేన అధ్యక్షుడు. చంద్రబాబు నాయుడు గెలుపులో కీలక పాత్ర వహించిన ఆయనకు ఏపీ డిప్యూటీ సీఎం పదవి వరించింది. అయితే ఇక అప్పటినుండి పవన్ కళ్యాన్ డీప్యూటి సీఎం హెూదాలో ప్రజాసేవలోనే నిమగ్నమయ్యాడు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పరిష్కారించాల్సిన సమస్యలపై దృష్టి సారించాడు.

అయితే ఇటు సినిమాల్లో పవన్‌కళ్యాన్ హీరోగా మొదలుపెట్టి షూటింగ్‌లు మధ్యలో ఆగిపోయిన సినిమాలు ఆయన పూర్తిచేయాల్సి వుంది. ఈ చిత్ర నిర్మాతలు ఆలెడ్రీ పవన్ సంప్రదించడం మొదలుపెట్టారు. ఇందులో హరి హర వీర మల్లు చిత్రం ఒకటి. ఈ చిత్రం షూటింగ్ ఎనభై శాతం పూర్తిచేసుకుంది. బ్యాలెన్స్ వర్క్ పార్ట్ కోసం నిర్మాత ఎ.ఎం. రత్నం పవన్ డేట్స్‌ను కోరుతున్నాడు. కేవలం ఒక పది రోజులు డేట్స్‌కేటాయిస్తే పవన్‌కల్యాణ్ పార్ట్ షూటింగ్ పూర్తి అవుతుంది. దీంతో పాటు సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఓజీని చిత్రం షూటింగ్‌ను కూడా పవన్‌కళ్యాన్ పూర్తి చేయాల్సింది. ఈ సంవత్సరమే పవన్ అభిమానులకు ఆ సినిమాను చూపించాలనే ఉత్సాహంతో వున్నారు సుజిత్. ఇక హరీష్ శంకర్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాతక్మంగా రూపొందనున్న ఉస్తాద్ గబ్బర్‌సింగ్ ఓ రెండు షెడ్యూల్స్‌ను మాత్రమే పూర్తిచేసుకుంది. హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్ బిజీని అర్థం చేసుకుని ఈ లోపుగా రవితేజతో మిస్టర్ బచ్చన్ కూడా పూర్తిచేశాడు. సో పవన్‌కళ్యాణ్ ఏపీ సమస్యలు పరిష్కరించే దిశలో వున్నారు. రాజకీయాల్లో బిజీగా వున్న పవన్‌ను డేట్స్ ఎలా అడగాలో తెలియక సతమతమవుతున్నారు. అయితే పవన్ మాత్రం తానే వీలు చూసుకుని షూటింగ్ చేద్దామనే చెప్పినట్లు తెలిసింది. నిర్మాతలు కూడా పవన్ కళ్యాణ్ డేట్స్ కోసం వెయిట్ చేస్తున్నారు



# సూపర్‌స్టార్ రజనీకాంత్ వేట్టయాన్‌కి వేళ కాలేదట

కేరళలోని ఓ పెళ్లికి హాజరై తిరిగి చెన్నై బయలుదేరిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌ని తిరువనంతపురం విమానాశ్రయంలో మీడియా చుట్టుముట్టింది. ఫ్లైట్‌కి సమయం ఉండటంతో మీడియా ప్రశ్నలకు తీరిగ్గా సమాధానాలిచ్చారు తలైవా. కమల్‌హాసన్ 'భారతీయుడు2' సినిమా గురించి ప్రశ్నించగా, 'బాగుంది.. నాకైతే నచ్చింది..' అంటూ సింపుల్‌గా నవ్వుతూ సమాధానమిచ్చారు రజనీ. తన సినిమాల గురించి మాట్లాడుతూ 'వేట్టయాన్' రిలీజ్ డేట్ ఖరారు కాలేదు. ప్రస్తుతమైతే డబ్బింగ్ పనులు జరుగుతున్నాయి. ఇక 'కూలీ' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది.' అని తెలిపారు. ఇదిలావుంటే.. 'వేట్టయాన్' సినిమాకు సంబంధించి తన వర్క్ మొత్తం పూర్తయిందనీ, సినిమాను దసరాకు విడుదల చేసే అవకాశం ఉందని ఇటీవల రజనీ చెప్పారు. ఇప్పుడు మాత్రం డేట్ ఖరారు కాలేదని ఆయనే చెప్పారు. మొన్నామధ్య సూర్య 'కంగువ' నిర్మాత ఓ ఇంటర్ వ్యూలో రజనీకాంత్ 'వేట్టయా న్' వాయిదా పడిందని, అందు కే 'కంగువ'ను దసరాకు విడు దల చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌లో రజనీ చెప్పిన సమాధానం, 'కంగువ' నిర్మాత చెప్పినదానికి బలాన్నిచ్చినట్టయ్యింది.



# డబుల్ ఇస్మార్ట్‌తో
## డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ

రామ్ పోతినేని కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' చిత్రం ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల థియేట్రికల్ రైట్స్‌ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ సొంతం చేసుకున్నది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నామని ప్రైమ్‌షో సంస్థ నిర్మాతలు నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి తెలిపారు. ఇప్పటివరకు విడుదల చేసిన పాటలు, ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని, ఈ సినిమాలో ఓల్డ్‌సిటీ శంకర్‌గా రామ్ పాత్ర మాస్ అంశాలతో ఆకట్టుకుంటుందని, ప్రేక్షకులకు డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారంటీ అని చిత్ర బృందం పేర్కొంది. కావ్య థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: శ్యామ్ కె. నాయుడు, జియాని జియాన్నెలి, సంగీతం: మణిశర్మ, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్, రచన–దర్శకత్వం: పూరి జగన్నాథ్.






# 2023లో 4 కోట్ల మందికి హెచ్ఐవీ

**న్యూయార్క్, నేటిధాత్రి:**
ఎయిడ్స్ వ్యాధికి కారణమైన హెచ్ఐవీ వైరస్ తో 2023లో సుమారు 4 కోట్ల మంది బాధపడినట్లు ఐక్యరాజ్యసమితి తన కొత్త రిపోర్టులో పేర్కొన్నది. సుమారు 90 లక్షల మందికి చికిత్స అందడం లేదని, దీని వల్ల ఎయిడ్స్ సంబంధిత రుగ్మతలతో ప్రతి నిమిషానికి ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోతున్నట్లు యూఎన్ తెలిపింది. ఎయిడ్స్ మహమ్మారిని ప్రపంచవ్యాప్తంగా నియంత్రించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా.. కానీ ఆ వ్యాధి నిర్మూలనకు కావాల్సిన నిధులు తగ్గుతున్నట్లు యూఎన్ పేర్కొన్నది. మూడు ప్రాంతాల్లో మాత్రం ఇన్‌ఫెక్షన్లు పెరుగుతున్నాయని, మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా, ఈస్ట్రన్ యూరోప్ అండ్ సెంట్రల్ ఆసియా, లాటిన్ అమెరికాలో హెచ్ఐవీ ఇన్‌ఫెక్షన్లు పెరుగుతున్నట్లు తేలింది. ఎయిడ్స్ సంబంధిత వ్యాధులతో 2023లో 630000 మంది మరణించారు. 2004లో 21 లక్షలుగా ఉన్న మరణాల సంఖ్య క్రమంగా తగ్గినట్లు యూఎన్ తెలిపింది.

# కటాఫ్ కంటే తక్కువ మార్కులు వచ్చినా ఎంపిక

- అందరి మార్కుల వెల్లడికి ఆర్మీకి హైకోర్టు ఆదేశం
- 'ది వైర్'లో సంచలన కథనం
- హైకోర్టుకు పలువురు అభ్యర్థులు
- అభ్యర్థులందరి మార్కుల వివరాలు వెల్లడించాలని ఆర్మీకి ఆదేశం



**గ్వాలియర్, నేటిధాత్రి:**
దేశంలో ఇప్పటికే నీట్, నెట్ పేపర్ లీక్‌లపై తీవ్ర దుమారం రేగుతున్న వేళ.. సాయుధ బలగాల్లో నియామకాల కోసం కేంద్రం తీసుకొచ్చిన అగ్నిపథ పథకంలోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2022, సెప్టెంబర్-నవంబర్‌లో మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో నిర్వహించిన అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ పరీక్షలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వస్తున్నాయి. కటాఫ్ కంటే తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థుల పేర్లు మెరిట్ జాబితాలో కనిపించాయని కొంత మంది అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో రిక్రూట్‌మెంట్ ర్యాలీ సందర్భంగా ఎంపిక చేసిన అభ్యర్థులందరి మార్కుల వివరాలు వెల్లడించాలని మధ్యప్రదేశ్ హైకోర్టు ఇటీవల ఆర్మీకి ఆదేశాలు జారీచేసింది. ఈ మొత్తం వ్యవహారంపై ఇన్వెస్టిగేషన్ చేసిన 'ది వైర్' తాజా కథనంలో కీలక విషయాలను వెల్లడించింది.

## 10 మార్కులు తక్కువ వచ్చినా సెలెక్ట్

ఫలితాలపై తీరుపై పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు వేశారు. తమకు వచ్చిన మార్కులు, కటాఫ్ స్కోర్, ఇతర అభ్యర్థులకు వచ్చిన మార్కుల వివరాలు తెలియజేయాలని కోరుతూ ఆర్మీకి ఆర్టీఐ కింద దరఖాస్తు చేశారు. 169గా నిర్ణయించిన కటాఫ్ కంటే తక్కువ స్కోర్ 159 వచ్చిన నితీశ్ కుమార్ అనే అభ్యర్థి పేరు ఎంపికైన వారి జాబితాలో కనిపించింది. ఆర్మీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన సెలెక్ట్ అయిన అభ్యర్థుల లిస్టులో అతని రోల్ నంబర్ కనిపించింది. పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో నితీశ్ కుమార్ పేరును లిస్టు నుంచి తర్వాత తొలగించారని పేర్కొన్నారు.

# కొండచరియలు విరిగిపడి 50 మంది మృతి



**ఆఫ్రికా, నేటిధాత్రి:**
ఆఫ్రికా దేశమైన ఇథియోపియా లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కొండచరియలు విరిగిపడి సుమారు 50 మంది మరణించారు. దక్షిణ ఇథియోపియా ప్రాంతీయ రాష్ట్రంలోని గోఫా జిల్లాలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇటీవలే కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సోమవారం ఉదయం కొండ చరియలు విరిగిపడ్డాయి. సమాచారం అందుకున్న సహాయక బృందాలు, స్థానిక పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని వెలికితీసే చర్యలు ప్రారంభించారు. అంతలోనే మరోసారి కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో అక్కడ గుమిగూడిన ప్రజలు, సహాయక బృందాలు ఈ శిథిలాల్లో చిక్కుకుపోయారు. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 50 మృతదేహాలను వెలికి తీసినట్లు గోఫా జిల్లా ప్రభుత్వ ప్రతినిధి కస్సాహున్ అబయ్నే తెలిపారు. మృతుల్లో మహిళలు, పిల్లలు, స్థానిక పోలీసులు ఉన్నారని అధికారులు తెలిపినట్లు ఇథియోపియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ నివేదించింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది.

# నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదు




**దేస్క్, నేటిధాత్రి:**
నీట్-యూజీ పరీక్ష ను మళ్లి నిర్వహించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహణలో వ్యవస్థాపరమైన లోపాలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే ఈ లోపం వల్ల కేవలం 155 మంది అభ్యర్థులు లబ్ధి పొందారని, దాని కారణంగా మిగతా అభ్యర్థులందరికీ తిరిగి పరీక్ష నిర్వహించాల్సిన అసవరం లేదని దేశ సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్నది. నీట్ పేపర్ లీకేజీ ద్వారా పరిమిత సంఖ్యలో మాత్రమే అభ్యర్థులు లబ్ధి పొందారని, ఆ లబ్ధిపొందిన అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని కోర్టు సూచించింది. పరీక్ష తిరిగి నిర్వహిస్తే మొత్తం 24 లక్షల మంది అభ్యర్థులు ఇబ్బందుల పాలవుతారని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ వ్యాఖ్యానించారు.



# ఇండియాలో పెరిగిన అటవీ విస్తీర్ణం

**నేటిధాత్రి: న్యూఢిల్లీ,** భారత్‌లో అటవీ విస్తీర్ణం పెరిగింది. 2010 నుంచి 2020 వరకు దేశంలో సుమారు 2.66 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతం పెరిగినట్లు ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్(ఎఫ్ఏవో) తన రిపోర్టులో పేర్కొన్నది. అటవీ శాతం పెరిగిన టాప్ 10 దేశాల్లో ఇండియా మూడవ స్థానంలో ఉన్నది. సోమవారం రిలీజైన రిపోర్టులో చైనా మొదటి స్థానంలో ఉన్నది. చైనాలో 1,937,000 హెక్టార్ల మేర అటవీ విస్తీర్ణం పెరిగినట్లు రిపోర్టులో తెలిపారు. ఆ తర్వాత రెండవ స్థానంలో ఆస్ట్రేలియా ఉన్నది. ఆస్ట్రేలియాలో 4,46,000 హెక్టార్ల మేర అటవీ ప్రాంతం పెరిగింది. టాప్ టెన్ దేశాల్లో చిలీ, వియత్నాం, టర్కీ, అమెరికా, ఫ్రాన్స్, ఇటలీ, రొమేనియా ఉన్నాయి. ఇండియాలో అటవీ విస్తీర్ణం పెరిగిన నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి ప్రశంసలు కురిపించింది. నిర్వీర్యం అవుతున్న నేలల్లో ఇన్నోవేటివ్ పద్ధతుల ద్వారా భారత్ తన అటవీ విస్తీర్ణాన్ని పెంచుతున్నట్లు యూఎన్ తెలిపింది. చాలా వరకు దేశాల్లో అటవీ నిర్మూలన తగ్గినట్లు ఆ రిపోర్టులో తెలిపారు. ఇండోనేషియాలో 2021 నుంచి 2022 వరకు డిఫారెస్టేషన్ 8.4 శాతం తగ్గినట్లు పేర్కొన్నారు. బ్రెజిల్ లోని అమెజాన్ అడవుల్లోనూ 2023లో అటవీ నిర్మూలన 50 శాతం తగ్గినట్లు రిపోర్టులో తెలిపారు.

# వైద్యుల నిర్లక్ష్యం.. 20 ఏండ్ల తర్వాత పరిహారం



**బెంగళూరు, నేటిధాత్రి:**
శస్త్రచికిత్స సమయంలో వైద్యుల నిర్లక్ష్యానికిగాను కొన్నేండ్లపాటు తీవ్రమైన కడుపు, నడుము నొప్పితో బాధపడిన మహిళకు రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలంటూ కర్ణాటక వినియోగదారుల ఫోరం 20 ఏండ్ల తర్వాత ఆదేశించింది. బెంగళూరుకు చెందిన పద్మావతి 32 ఏండ్ల వయసులో హెర్నియా ఆపరేషన్ కోసం 2004 సెప్టెంబర్ 29న దీపక్ దవాఖానలో చేరింది. సర్జరీ పూర్తయ్యాక ఆమె అపెండిక్స్‌ను కూడా తొలగించారు. ఆ తర్వాతి రోజే ఆమె కడుపునొప్పితో బాధపడగా వైద్యులు కొన్ని నొప్పి నివారణ మాత్రలు ఇచ్చి పంపించారు. ఆ తర్వాత కూడా ఆమె తీవ్రమైన కడుపునొప్పి, నడుమునొప్పితో బాధపడగా అదే దవాఖానలో రెండుసార్లు చేరింది. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో 2010లో మరో ప్రైవేటు దవాఖానలో చూపించుకుంది. అక్కడామెకు స్కానింగ్ చేసిన వైద్యులు ఆమె పొత్తికడుపులో 3.2 సెంటీమీటర్ల సర్జికల్ సూది ఉన్నట్టు గుర్తించి తొలగించారు. అనంతరం ఆమె తనకు తొలుత ఆపరేషన్ చేసిన దీపక్ దవాఖాన వైద్యుల నిర్లక్ష్యంపై వినియోగదారుల కోర్టుకెక్కింది.

# చాకొలెట్‌లో 4 కృత్రిమ దంతాలు



**భోపాల్, నేటిధాత్రి:**
చాకొలెట్‌లో నాలుగు కృత్రిమ దంతాలు కనిపించడంతో మాయా దేవి గుప్తా అవాక్కయ్యారు. ఆమె మధ్య ప్రదేశ్‌లోని ఖర్గోన్‌లో స్కూల్ ప్రిన్సిపాల్‌గా పనిచేసి, పదవీ విరమణ చేశారు. అనంతరం ఓ సంస్థలో స్వచ్ఛందంగా టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆ సంస్థలోని ఓ బాలునికి పుట్టిన రోజు సందర్భంగా తనకు ఓ చాకొలెట్ ఇచ్చారు. కొన్ని రోజుల తర్వాత ఆమె దానిని తిన్నారు. పాపులర్ బ్రాండ్‌కు చెందిన ఆ చాకొలెట్‌లో 4 కృత్రిమ పళ్లు ఉండటంతో, జిల్లా ఆహార భద్రత, ఔషధాల నియంత్రణ శాఖకు ఫిర్యాదు చేశారు. ఆ చాకొలెట్‌ను అమ్మిన దుకాణంలో శాంపుల్స్‌ను తీసుకుని, పరీక్షల కోసం పంపినట్లు అధికారులు తెలిపారు.



# అయోధ్య రామాలయంలో రోస్టర్ విధానంపై వెనక్కి..!



**దేస్క్, నేటిధాత్రి:**
అయోధ్య రామ మందిరంలో కొత్తగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జారీ చేసిన రోస్టర్‌ను నిలిపిశారు. అర్చకులు గతంలోనే మాదిరిగానే రాంలల్లాకు పూజలు చేస్తారని తెలిపారు. అర్చకుల నుంచి రోస్టర్ విధానంపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అమలును వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అర్చకులందరూ ట్రస్టుకు ఇచ్చిన లేఖతో ట్రస్టు తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటుందని ఆలయ ప్రధాన అర్చకులు ఆచార్య సత్యేంద్ర దాస్ వెల్లడించారు. ప్రస్తుతం అర్చకులు అంతా గతంలోనే మాదిరిగానే సేవ చేస్తారన్నారు. శ్రావణ మాసాన్ని దృష్టిలో పెట్టుకొని శ్రీరామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ అర్చకులతో సమావేశం నిర్వహించింది. వారిని నాలుగు గ్రూపులుగా విభజించింది. రామమందిరం, కుబేర్ తిల, యజ్ఞశాల స్థలంలో పది గంటల పాటు విధుల్లో ఉండాలని షరతు విధించింది. శ్రీరామ జన్మభూమి కాంప్లెక్స్‌లో ఫలానా స్థలంలో విధులు కేటాయించిన అర్చకుడు మరో 15 రోజుల పాటు మరో ప్రాంతంలో పూజలు చేసేందుకు వీలుండదు. కుబేర్ తిల, యాగశాలలో పూజలు చేసే వారు గర్భాలయం వరకు వెళ్లేందుకు అవకాశం ఉండదు. దీని నుంచి అర్చకులంతా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నది. ఇటీవల అర్చకులకు డ్రెస్‌కోడ్‌ని సైతం అమలులోకి తీసుకువచ్చింది. త్వరలో ట్రస్టు ద్వారా అర్చకులందరికీ దుస్తులు అందజేయనున్నది. అలాగే, 25 మంది అర్చకులకు రామమందిర్ ట్రస్ట్ కీప్యాడ్ ఫోన్‌లను అందజేసింది. పూజారులు ఇకపై రామ మందిరంలో కీప్యాడ్ ఫోన్‌లను మాత్రమే అవకాశం ఉంది. ఆండ్రాయిడ్ ఫోన్ల వాడకాన్ని నిషేధించారు. గతవారం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ అర్చకులతో సమావేశం నిర్వహించి ప్రవర్తనా నియమావళిని అమలులోకి తీసుకువచ్చారు.

# పెళ్లయిన మూడు నిమిషాలకే భర్తకు విడాకులు..!

పెళ్లయిన నెలలు కాదు.. గంటలు కూడా కాలేదు. మూడు నిమిషాల్లోనే ఓ జంట విడాకుల కోసం కోర్టుకెక్కింది. వినడానికే విడ్డూరంగా ఉన్నా.. విడాకులు నిజమేనండి బాబూ..! ఈ ఘటన ఎక్కడ జరిగింది ? కారణాలు ఏంటో తెలుసుకుంటే మాత్రం నోరెళ్లబెట్టాల్సిందే..! వెళితే.. ఈ విడాకుల ఘటన కువైట్‌లో చోటు చేసుకున్నది. పెళ్లయిన మూడు నిమిషాలకు జంట కోర్టును ఆశ్రయించగా.. కోర్టు విడాకులు మంజూరు చేసింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. పెళ్లి తంతు పూర్తయ్యాక పెళ్లి వేడుక నుంచి వెళ్తున్న సమయంలో పెళ్లికూతురు బ్యాలెన్స్ కిందపడిపోయింది. పక్కన ఉన్న వరుడు ఆమెను చేతులు పట్టుకొని లేవదీయాల్సిందిపోయి.. 'తెలివి తక్కువ దద్దమ్మ' అంటూ తిట్టిపోశాడు. ఈ మాటలకు నొచ్చుకున్న పెళ్లి కూతురు తక్షణమే వరుడితో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుంది. పెళ్లిని రద్దు చేసుకుంటున్నానంటూ కోర్టుకు వెళ్లింది. విచారణ ముగిసిన తర్వాత కోర్టు సైతం విడాకులు మంజూరు చేసింది. ఈ కేసు కువైట్ చరిత్రలోనే అతి స్వల్పకాల పెళ్లిగా పేర్కొంటున్నారు. వాస్తవానికి ఈ ఘటన 2019లో జరగ్గా.. తాజాగా మరోసారి వైరల్ అయ్యింది. తాను ఒక వివాహానికి పెళ్లి వేడుకకు వెళ్లానని.. అక్కడ పెళ్లికూతురుని వరుడు ఎగతాళి చేస్తూ ఉండిపోయాడని.. ఆమె కూడా ఆ మహిళలా విడాకులు ఇచ్చి ఉండాల్సిందంటూ ఓ వ్యక్తి ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాడు. దాంతో విడాకులు విషయం మరోసారి వైరల్ అయింది. గౌరవం లేకపోవడం పెళ్లిలో తొలి వైఫల్యమని సదురు వ్యక్తి పేర్కొన్నాడు. పెళ్లి మొదట్లోనే ఈ విధంగా ప్రవర్తించే వ్యక్తులను వదిలివేయడం మంచిదని ఓ వ్యక్తి కామెంట్ చేశాడు. 2004లో యూకేలో ఒక జంట మాత్రం పెళ్లయిన 90 నిమిషాల తర్వాత విడాకుల కోసం కోర్టుని ఆశ్రయించింది. రిజిస్టర్ ఆఫీస్‌లో స్కాట్ మెక్కీ, విక్టోరియా ఆండర్సన్ పెళ్లి చేసుకున్నారు. తోటి పెళ్లికూతుళ్లను ఇబ్బంది పెట్టినందుకు పెళ్లి కొడుకుపై వధువు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ తర్వాత ఇద్దరి మధ్య ఘర్షణ విడాకులకు దారి తీసింది.

# చీపురులో పోషక విలువలు..!



**దేస్క్, నేటిధాత్రి:** ఇల్లు, వీధులలో ఉన్న చెత్తను ఊడ్చటానికి వినియోగించే చీపురు అంటే అందరికీ చిన్నచూపే. దానితో అవసరం తీరాక చీపురును తీసుకెళ్లి ఎక్కడో ఇంటి మూలన ఏ దిక్కూదివానం లేకుండా పడేస్తుంటారు కదా. కానీ చీపురులో కూడా పోషక విలువలు ఉన్నాయట. యూఎస్ కంపెనీ ఒరెగాన్ తయారు చేస్తున్న చీపురు కట్టపై ఉన్న కవర్‌లో న్యూట్రిషన్స్‌కు సంబంధించిన పెద్ద జాబితానే ఉంది. మనం ఏదైనా తినుబండారాల వస్తువులను కొన్నప్పుడు దానిమీద ఉన్నట్టుగానే క్యాలరీలు ఎన్ని..? చెక్కర ఎంత..? ఫ్యాట్ కంటెంట్ ఎంత..? కార్బొహైడ్రేట్స్ ఎన్ని..? వంటి వివరాలను చీపురు కట్టపైనా కూలంకశంగా ముద్రించడం గమనార్హం. చీపురు కట్ట కవర్ వెనుకాల న్యూట్రిషన్ ఫ్యాక్ట్స్ అని రాసి ఉన్న కాలమ్‌లో.. పది గ్రాములకు మొత్తం కొవ్వు నిల్వలు 13 శాతం, సోడియం 7 శాతం, మొత్తం కార్బొహైడ్రేట్స్ 6 శాతం, ఐరన్ 2 శాతం ఉన్నట్టు ముద్రించడం గమనార్హం. ఈ చీపురులో విటమిన్, కాల్సియం, పొటాషియం, షుగర్స్ వంటివి లేవు. అంతేగాక చీపురు తయారీకి వాడిన పదార్థాలుగా పచ్చజొన్న మొక్కలు, కనోలా ఆయిల్, సాల్ట్, కాసిన్ని నిమ్మముక్కలు అని ఉంది. ఇందుకు సంబంధించిన ఫోటోను 'రెడ్‌డిట్'లో ఓ యూజర్ పోస్ట్ చేయడంతో ఈ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఈ ఫోటోపై నెటిజన్లు ఆసక్తికర కామెంట్స్ చేస్తున్నారు. 'అరెరె.. బరువు తగ్గడానికి ఇది మంచి డైట్ ఆప్షన్', 'చిన్నప్పుడు ఈ క్యాలరీలు ఎక్కువగా తీసుకునేవాళ్లం' అంటూ ఫన్నీగా కామెంట్స్ పెడుతున్నారు.



# కొన్ని మెరుపులు.. మరికొన్ని విరుపులు



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**

కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతూ.. ఈ అంశాలను ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్‌రూపకల్పన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన, ఆవిష్కరణలు, తయారీ,సేవలు, తర్వాతతరం సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించినట్లు తన ప్రసంగంలో విత్త మంత్రి ప్రకటించారు. ఇక ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ. 48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ. 48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ. 32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ. 28.83 లక్షల కోట్లుగా చూపించారు. ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ. 16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదేవిధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. బడ్జెట్‌లో రైతులు,యువతపై ఎక్కువ దృష్టి పెట్టారు. యూత్ కు 2 లక్షల కోట్లు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. మొబైల్స్, బంగారంపై కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. ఆదాయపు పన్ను శ్లాబులను సవరించారు. అయితే ఉద్యోగస్థులకు పెద్దగా ఉరట కల్పించలేక పోయారు. టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు 12 నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించేనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్ షిప్ భత్యంగా నెలకు రూ. 5000, వన్ టైమ్ అసిస్టెన్స్ కింద రూ. 6000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక కంపెనీలు ఇంటర్న్ షిప్ వ్యయంలో 12 శాతం భరించాల్సి ఉంటుంది. బీహార్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. బీహార్ లో విమానాశ్రయాలు, మెడికల్ కాలేజ్ లు, క్రీడల మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆందప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తామన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15000 కోట్లను కేటాయించారు. మొబైల్ ఫోన్లపై, యాక్సెరీలపై, ఛార్జర్స్ పై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఉన్నత విద్య, దేశీయ సంస్థలకు రూ. 10 లక్ష ల కోట్లు కేటాయించారు. ఇకపోతే స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) లోటు 4.9 శాతం ఉండగలదన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం ఆర్థిక లోటుకే చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. వచ్చే రెండేళ్లలో కోటిమంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీగా కేటాయింపులు చేశారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులు సేంద్రీయ వ్యవసాయంలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో స్థిరమైన పద్ధతులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి పెంపుదలపై దృష్టి సారించామని.. ఆ దిశగా కార్యక్రమాలు చేపడతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అంతేకాదు.. వాతావరణ పరిస్థితులను తట్టుకునే, అధిక దిగుబడినిచ్చే ఉద్యానవన పంటలకు సంబంధించి 109 కొత్త వంగడాలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యసాయ రంగానికి కేటాయించిన రూ. రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రభుత్వం వ్యవసాయానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌ను ప్రోత్సహిస్తుందని ప్రకటించారు. ఇక గ్రామీణాభివృద్ధి కోసం రూ. 2.66 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వ్యవసాయ ఉత్పాదతకు పెంపొందించడానికి, వాతావరణాన్ని తట్టుకోగల రకాలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ పరిశోధన శాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేస్తుందన్నారు. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బ్జడెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. నూనెగింజల ఉత్పత్తి కోసం ఒక వ్యూహాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ విలువను పెంచడం దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మద్దతుతో పంట అనంతర కార్యకలాపాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం, పాడి రైతులకు సాధికారత, నానో-డిఎపిని అన్ని వ్యవసాయ -వాతావరణ మండలాలకు విస్తరించడం, 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కుల ఏర్పాటు, ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడానికి బ్లూ ఎకానమీ 2.0 ప్రారంభం, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన అమలును వేగవంతం చేయడం, 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి. చిన్న రైతును దృష్టిలో ఉంచుకుని ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టారు. చిరు ధాన్యాలను పండించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడంపైనా ఫోకస్ పెట్టింది. భారతదేశ వ్యవసాయ రంగం వారసత్వ సమస్యలలో కొట్టుమిట్టాడు తూనే ఉంది. ఇప్పటికీ దేశ జనాభాలో అధిక శాతం మంది ప్రజలు దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయినప్పటికీ, వ్యవసాయం సమర్థత లోపించి తక్కువ ఆదాయ వృత్తిగా మిగిలిపోయింది. వ్యవసాయ ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు వాణిజ్యీకరణ, వైవిధ్యీకరణ దిశగా పయనించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. మధ్యతరగతి ప్రజలుపై ప్రధానంగా ఫోకస్ చేయడం జరిగిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశ వ్యాప్తంగా 4.1 కోట్ల మంది యువతీ, యువకులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం ఈ రంగాలపై దృష్టి సారిస్తుందని సీతారామన్ చెప్పారు. ఈ రంగాలలో పథకాలు, చర్యలు - ప్రస్తుతం ఉన్నవి, ప్రకటించబోయేవి అన్నింటికి కలిపి ఐదు సంవత్సరాల వ్యవధిలో రూ. 2 లక్షల కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. రానున్న ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తామన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంచుతున్నట్లు ప్రకటించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్లు నూతన సిడ్బీ బ్యాంకు బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎగుమతులు, ఎగుమతుల సేవలకు ప్రత్యేక ప్లాట్‌ఫాం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాల కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో బీహార్, ఆంధ్రప్రదేశ్‌లకు ఈ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ నేపథ్యంలో బుద్ధగయ, రాజ్‌గిర్, వైశాలి, దర్భంగాలలో రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. బీహార్‌లో వివిధ రహదారుల ప్రాజెక్టుల కోసం రూ. 26,000 కోట్లను బడ్జెట్ ప్రతిపాదించింది. బీహార్‌కు బహుపాక్షిక అభివృద్ధి సంస్థల సహాయంతో ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పారు. బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. బీహార్‌లోని పీర్‌పైంటిలో 2400 మెగావాట్ల కొత్త పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ ప్రాజెక్టులను రూ. 21,400 కోట్లతో చేపట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ. 15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రాష్ట్ర రాజధాని ఆవశ్యకతను గుర్తించి, బహుపాక్షిక ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 15,000 కోట్లు కేటాయించబడతాయన్నారు. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఈ క్రమంలో బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధప్రదేశ్‌ల సర్వతోముఖాభివృద్ధికి కేంద్రం 'పూర్వోదయ' పథకాన్ని కూడా తీసుకురానుంది. తూర్పు ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని సీతారామన్ చెప్పారు.

## ఇది యువతరం కలలను నెరవేర్చే బడ్జెట్



**నూఢిల్లీ,నేటిధాత్రి:**

ఇవాళ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. ఇది మధ్య తరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్ అని కొనియాడారు. దళితులు, అణగారిన వర్గాలకు శక్తినిచ్చే బడ్జెట్ అని పొగిడారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు, చిరు వ్యాపారులు, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కొత్త బాటలు వేశామని ఆయన వ్యాఖ్యానించారు. మౌలిక, తయారీ రంగాలను బలోపేతం చేసేలా బడ్జెట్ ఉందని ప్రధాని అన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఈ బడ్జెట్ దోహదం చేస్తుందని చెప్పారు. ఉద్యోగ కల్పన, స్వయం ఉపాధికి తాము ప్రాధాన్యం ఇచ్చామని అన్నారు. ఎంప్లాయిమెంట్ లింక్డ్ స్కీమ్ ద్వారా కొత్త ఉద్యోగాల కల్పన జరుగుతుందని పేర్కొన్నారు. కొత్త ఉద్యోగులకు తొలి జీతం తమ ప్రభుత్వమే ఇస్తుందని ఆయన తెలిపారు.

కోటి మందికి ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తున్నామని, ఇంటర్న్‌షిప్ ద్వారా గ్రామీణులకూ పెద్ద కంపెనీల్లో పనిచేసే అవకాశం ఉంటుందని ప్రధాని మోదీ చెప్పారు. బడ్జెట్‌లో నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేశామని, ఇది యువతరం కలలు నెరవేర్చే బడ్జెట్ అని ప్రశంసించారు. గ్రామ స్థాయి నుంచి మహానగరం వరకు ఆశావహులు అందిరినీ వ్యాపారవేత్తలను చేయడమే తమ లక్ష్యమని చెప్పారు.

ముద్రా రుణాల పరిధిని రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు పెంచామని ప్రధాని తెలిపారు. భారత్‌ను గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా మారుస్తున్నామని అన్నారు. ఎంఎస్ఎంఈలకు రుణాలు అందించేందుకు కొత్త పథకం తీసుకొస్తున్నామని చెప్పారు.

## ఉపాధి కల్పనకు నూతన అధ్యాయం.. యువత, మహిళల సాధికారతకు పెద్దపీట.. అమిత్‌షా



**నూఢిల్లీ,నేటిధాత్రి:**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉపాధి, అవకాశాల కల్పనకు కొత్త అధ్యాయం కల్పించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. సంపన్న దేశంగా అవతరించేందుకు మార్గం సుగమం చేసిందని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారిశ్రామిక కేంద్రంగా భారత్ ఆర్థిక వృద్ధి రేటును ప్రోత్సహించేందుకు ప్రధాని నరేంద్రమోదీ అచంచలమైన నిబద్ధతకు ప్రతిబింబంగా కేంద్ర బడ్జెట్ ఉందని మంగళవారం 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా పోస్ట్ పెట్టారు. ఆదాయం పన్ను అంచనా నిబంధనలను సరళతరం చేయడం ద్వారా వేతన జీవులకు ఉపశమనం కల్పించిందని తెలిపారు.

బడ్జెట్ ఫర్ వికసిత్ భారత్ అనే హ్యాచ్ ట్యాగ్ పై ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టిన అమిత్ షా.. భారతీయుల విశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు కేంద్ర బడ్జెట్ ప్రతిబింబంలా నిలిచిందని వ్యాఖ్యానించారు. రైతులకు పలు అవకాశాలు కల్పించడంతోపాటు మహిళలు, యువతకు సాధికారత కల్పించే దిశగా అడుగులేసిందన్నారు. తద్వారా సంపన్న దేశంగా, స్వయం సమృద్ధి భారత్ నిర్మాణానికి బడ్జెట్ కీలక ముందడుగు వేసిందని పేర్కొన్నారు. 'ప్రజానుకూల, అభివృద్ధి అనుకూల మార్గదర్శన బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నా' అని పేర్కొన్నారు.

## కుర్సీ బచావో బడ్జెట్.. నిర్మలమ్మ బడ్జెట్‌పై రాహుల్ పెదవి విరుపు..!



**హైదరాబాద్,నేటిధాత్రి:**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరా (2024-25)నికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పెదవి విరిచారు. నిర్మలా సీతారామన్ పార్లమెంట్ కు బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించిన తర్వాత లోక్ సభ వాయిదా పడింది. నిర్మలా సీతారామన్ బడ్జెట్ 'కేవలం అధికార పీఠాన్ని కాపాడుకునేందుకు ప్రవేశ పెట్టిన బడ్జెట్ (కుర్సీ బచావో బడ్జెట్) అని 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా పోస్ట్ చేశారు. బీజేపీ తన మిత్ర పక్షాలను బుజ్జగించేందుకు బూటకపు హామీలు గుప్పించి, ఇతర రాష్ట్రాలకు మొండి చేయి చూపిందని ఆరోపించారు. గత బడ్జెట్లు, కాంగ్రెస్ పార్టీ 2024 లోక్ సభ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ముఖ్యాంశాలను అరువు తెచ్చుకుని 'కాపీ అండ్ పేస్ట్' బడ్జెట్ ను నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టారని ఎద్దేవా చేశారు. 'క్రోనీ క్యాపిటలిస్టులను బుజ్జగించే బడ్జెట్.. అంబానీ అదానీల పేర్లు వచ్చేలా ఏఏలకు రిలీఫ్ కల్పించే బడ్జెట్.. సామాన్యుడికి నో రిలీఫ్' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. భారీ నిరుద్యోగ సమస్య జాతీయ సంక్షోభంగా మారిందని కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా అంగీకరించిందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. రాజకీయ అనివార్యతలు తప్పనిసరిగా మారిందని పేర్కొంది.

## గృహ నిర్మాణాలకు ప్రోత్సాహం

- 10లక్షల కోట్లతో కోటిమందికి ప్రయోజనం
- ముద్రా రుణాల పరిమితిని పెంచుతూ నిర్ణయం



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**

సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునే పట్టణ పేదలు, మధ్యతరగతి జీవులకు బడ్జెట్ 2024-25లో కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0' పథకం కింద ఏకంగా కోటి మందికి గృహ రుణాలు ఇవ్వనున్నట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. మొత్తం రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడితో 1 కోటి పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ ప్రయోజనాన్ని అందించనునన్నట్టు వివరించారు. పట్టణ ప్రజల గృహ అవసరాలను గుర్తించామని, ఈ మేరకు అర్బన్ హౌసింగ్ ద్వారా సమస్యను పరిష్కరించనున్నట్టు వివరించారు. ఈ పథకం కింద రానున్న ఐదు సంవత్సరాల్లో మరో రూ. 2.2 లక్షల కోట్లు కేంద్ర సాయం అందుతుందని ఆమె చెప్పారు. మరోవైపు ముద్ర పథకం కింద రుణ పరిమితిని కూడా పెంచుతున్నట్టు సీతారామన్ ప్రకటించారు. అంతేకాకుండా చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలు మరింత సులభంగా ఆర్థిక సాయాన్ని పొందేలా మార్గదర్శకాలు రూపొందిస్తామని సీతారామన్ స్పష్టం చేశారు. తద్వారా కొత్త వ్యాపారాలను ప్రారంభించేందుకు లేదా విస్తరించేందుకు వీలు కల్పిస్తామని, ఆర్థిక వృద్ధికి, ఉద్యోగ కల్పనకు కేంద్రం దోహదపడుతుందని సీతారామన్ వివరించారు. కాగా రికార్డు స్థాయిలో సీతారామన్ వరుసగా ఏడవసారి కేంద్ర బ్జడెట్ 2024-25ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 48.21 లక్షల కోట్లు బ్జడెట్‌ను ప్రకటించారు. మొత్తం ఆదాయం రూ. 32.07 లక్షల కోట్లు, పన్ను ఆధారిత ఆదాయం రూ. 28.83 లక్షల కోట్లు, ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని బ్జడెట్‌లో కేంద్రం అంచనా వేసింది. ఇక అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ16 లక్షల కోట్లుగా లెక్కగట్టింది.

## బంగారం, సెల్‌ఫోన్లపై సుంకాల తగ్గింపు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**

బంగారం, వెండితో పాటు మొబైల్ ఫోన్ల ధరలు కూడా తగ్గనున్నాయి. మొబైల్ ఫోన్లు, మొబైల్ సంబంధిత విడి విభాగాలపై కస్టమ్ డ్యూటీని 15 శాతం తగ్గిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బంగారం, వెండిపైన కస్టమ్స్ సుంకాన్ని ఆరు శాతం తగ్గిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ-కామర్స్‌పై టీడీఎస్‌ను కూడా తగ్గించారు. ఆరు నెలల్లో కస్టమ్స్ సుంకం విధానాన్ని సమగ్రంగా సమీక్షించాలని నిర్ణయించినట్లు మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 1961 నాటి ఆదాయ పన్ను చట్టాన్ని కూడా సమగ్రంగా రివ్యూ చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు.



## 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ

- 25వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్న భట్టి
- బీఏసీ సమావేశంలో సమావేశాల ఎజెండా ఖరారు



**హైదరాబాద్,నేటిధాత్రి:**

ఈ నెల 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 25వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 26, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 31వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలుపనుంది. బుధవారం పంటల రుణమాఫీపై చర్చ జరగనున్నట్లు సమాచారం. అలాగే జాబ్క్యాలెండర్‌పైనా కూడా చర్చ జరుగనుంది. బీఏసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు, బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి బలాల హాజరయ్యారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపట్ల శాసనసభ ఇవాళ సంతాపం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆమె మృతికి సంతాపంగా సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం సభను బుధవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

## విద్యారంగానికి భారీగా కేటాయింపులు

### ఉన్నత విద్యకు 3శాతం వడ్డీతో రుణాలు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**

విద్యాశాఖకు కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చేసింది. విద్య, ఉద్యోగ, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాలకు చేయూతనిచ్చేందుకు ప్రత్యేకంగా పథకాలు ప్రకటించింది. మొత్తంగా 5 స్కీమ్‌లు అమలు చేస్తామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. మొత్తంగా రూ. 2 లక్షల కోట్ల కేటాయింపులు చేసింది. ఉద్యోగాల కల్పనకు సంబంధించి మొత్తం మూడు పథకాలు అమలు చేస్తామని తెలిపారు. నైపుణ్య శిక్షణపైనా దృష్టి సారించనున్నట్టు ప్రకటించారు. విద్యారంగానికి తోడ్పాటునిచ్చేందుకు వీలుగా దేశీయంగా ఉన్నత విద్య అభ్యసించే వాళ్లకు రూ. 10 లక్షల వరకూ లోన్ ఇస్తామని కీలక విషయం వెల్లడించారు. ఏటా అర్హులైన 25 వేల మంది విద్యార్థులకు ఈ రుణం అందించేలా ప్రణాళికలు రచించినట్టు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దేశీయ విద్యాసంస్థల్లో చదువుకునే వారికి మాత్రమే ఈ స్కీమ్ వర్తించనుంది. ఏటా లక్ష మంది విద్యార్థులకు 3శాతం వడ్డీతో రూ. 10 లక్షల రుణం అందిస్తామని స్పష్టం చేశారు నిర్మలా సీతారామన్. మహిళలపైనా ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. మోడల్ స్కిల్ లోన్ స్కీమ్ ద్వారా రూ. 7.5 లక్షల వరకూ లోన్ ఇచ్చేలా భరోసా కల్పిస్తామని కేంద్రం ప్రకటించింది. ఏటా ఈ పథకం ద్వారా 25 వేల మందిలి లబ్ధి చేకూరుస్తామని వెల్లడించింది.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- ఒక్క కేటాయింపు కూడా లేకపోవడం దారుణం
- ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా మిగిలింది సున్నా
- స్వీయ అస్తిత్వమే మనకు శ్రీరామరక్ష అన్న కేటీఆర్



**హైదరాబాద్,నేటిధాత్రి:**

తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈసారికూడా ఏమైనా భారీగా నిధులు కేటాయిస్తారని ఆశించాం.. దక్కింది శూన్యం అని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై కేటీఆర్ స్పందిస్తూ.. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారు. తెలంగాణకు మరొకసారి దక్కింది గుండు సున్నానే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశాం. ములుగు యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని మేము కోరినప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు. తెలంగాణ నుంచి ముంబై-నాగపూర్, బెంగళూరు- చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదు. మెగా పవర్ లూమ్ క్లస్టర్‌తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదు. తెలంగాణకు మరోసారి ఈ కేంద్ర బడ్జెట్ దక్కింది గుండు సున్నా. తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు, బీహార్‌కి దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకు ప్రాంతీయ శక్తులను బలోపేతం చేసుకోవాలో మరోసారి ఈ బడ్జెట్ తెలియ జేస్తోందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్‌లో మాట్లాడలేదు. ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్‌లో గనుక ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్ళు. 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం గుడ్డు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారు. ఆంధప్రదేశ్‌కు నిధులు ఎక్కువ ఇచ్చినందుకు మాకు ఏం బాధ లేదు. సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపులపైన, వారు బాగుండాలని కోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ అనే పదం ప్రస్తావించలేదు. రాజధాని అమరావతి కోసం, పోలవరంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామని చెప్పారు. ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్లకు ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన భారీ నిధుల పట్ల మాకు ఎలాంటి దుగ్ధలేదు.. సంతోషమే. కానీ ఆంధప్రదేశ్, బీహార్‌కు మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన మీరు తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు అని కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999